

RNI.NO. APTEL/26/A2902

గ్లోబల్ వార్త
తెలుగు దినపత్రిక

గ్లోబల్ వార్త
తెలుగు దినపత్రిక
"అతికొద్ది కాలంలోనే అత్యధిక ప్రజాదరణ పొందిన"
"గ్లోబల్ వార్త" జాతీయ తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు
అన్నమయ్య జిల్లాలోని నియోజకవర్గాల్లో
రాయచోటి,
రాజంపేట, రైల్వేకోడూరు,
మదనపల్లి, పీలేరు,
తంబళ్ళపల్లి, పుంగనూరు
విలేకరులు కావలెను
వివరాలకు కింద ఉన్న ఫోన్ నెంబర్‌ను సంప్రదించండి.
ఫోన్ నెంబర్స్ - 7093627232, 9392480345, 08562-461571
MAIL ID : globalvarthaindia@gmail.com

సంపుటి 1 | సంచిక 55 | 26-10-2026 | సోమవారం | పేజీలు -4 | వెల-రూ. 5



'సేవ్ ది వోట్ - సేవ్ ది కంట్రీ' పేరిట ఢిల్లీలో మెగా ర్యాలీ: రాహుల్ గాంధీ

గ్లోబల్ వార్త - న్యూఢిల్లీ :

'సేవ్ ది వోట్ - సేవ్ ది కంట్రీ' పేరుతో ఢిల్లీలోని రామ్‌లీలా మైదాన్‌లో నవంబర్ 1న 'జన్ మార్చ్ అండ్ మెగా ర్యాలీ' నిర్వహిస్తున్నట్లు లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ ఎక్స్ వేదికగా వెల్లడించారు. ఈ మేరకు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని ర్యాలీని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. 'నవంబర్ 1న రామ్‌లీలా మైదాన్‌లో 'సేవ్ ది వోట్ - సేవ్ ది కంట్రీ' పేరుతో నిర్వహిస్తున్న ర్యాలీలో ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొనాలి. విద్యార్థులు, రైతులు, కార్మికులు, మహిళలు, యువత, వ్యాపారులు అంటూ తేడా లేకుండా అందరూ ఈ ర్యాలీలో పాల్గొని.. ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు పోరాడాలి. ఓటర్ల జాబితాల నుండి పేర్లను తొలగించారు. నిబంధనలను, చట్టాలను ఉల్లంఘించారు. ప్రశ్నించిన వారిపై లాఠీలతో దాడి చేశారు. ఓటు మీది.. పోరాటం కూడా మీదే. రాబోయే 7 రోజుల పాటు ఇదే ఉత్సాహాన్ని, అంకితభావాన్ని కొనసాగించండి. తమ చర్యల ద్వారా కార్యక్రమానికి పరోక్షంగా మరింత ప్రచారం కల్పిస్తున్నందుకు బీజేపీకి కృతజ్ఞతలు' అంటూ రాహుల్ పోస్ట్ చేశారు.



అధిష్ఠానం పిలుపు..

ఢిల్లీకి తెలంగాణ బీజేపీ నేతలు

గ్లోబల్ వార్త - హైదరాబాద్ తెలంగాణలోని బీజేపీ కీలక నేతలకు పార్టీ అధిష్ఠానం నుంచి పిలుపు వచ్చింది. ఈ నేపథ్యంలో ఆదివారం కేంద్ర మంత్రి బండి సంజయ్, ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, పార్టీ ముఖ్య అధికార ప్రతినిధి ఎన్వీ సుభాష్‌లు హుటాహుటిన ఢిల్లీ బయలు దేరి వెళ్లారు. కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాతోపాటు పార్టీ జాతీయ అధ్య క్షుడు నితిన్ నబీన్‌తో వారు వేర్వేరుగా సమావేశం కానున్నట్లు తెలుస్తుంది. రాష్ట్రంలో చేపట్ట నున్న కార్యక్రమాలు.. లోక్ తంత్ర్ బచావో ... అరాచక్ హటావో కార్యక్రమం, పార్టీ సంస్థాగత మార్పులు, రాష్ట్ర రాజకీయ పరిణామాలతోపాటు స్థానికంగా పార్టీ మరింత బలోపేతం కావడం కోసం అనుసరిం చాల్సిన వ్యూహంపై తెలంగాణ నేతలకు వారు దిశ నిర్దేశం చేయనున్నారని సమాచారం. అదీకాక తెలంగాణలో రానున్న ఎన్నికల్లో అధికారం లోకి రావడమే లక్ష్యంగా బీజేపీ వ్యూహా త్మకంగా అడుగులు వేస్తోంది. అందుకోసం గ్రామ స్థాయిలో పార్టీని పటిష్ఠ పరిచేందుకు చర్యలు చేపట్టినట్లు

తరువాయి 2లో



ప్రొద్దుటూరు మున్సిపల్ చైర్మన్ ఎన్నిక ఏకగ్రీవం

గ్లోబల్ వార్త - పొద్దుటూరు

కడప జల్లా ప్రొద్దుటూరు మున్సిపల్ చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రిటర్నింగ్ అధికారి వారి నుండి డిక్లరేషన్ అందుకున్న నంద్యాల రాఘవరెడ్డి. ప్రొద్దుటూరు నంద్యాల వరదరాజులరెడ్డి ,నంద్యాల కొండారెడ్డి, నంద్యాల రవీంద్రనాథ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఏపీకి తుపాను ముప్పు

హోంమంత్రి అనిత కీలక ఆదేశాలు

గ్లోబల్ వార్త - అమరావతి: ఏపీకి తుపాను ముప్పు ఉందని హోంమంత్రి అనిత కీలక ఆదేశాలు జారీ చేశారు. బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం అతి తీవ్ర తుపానుగా బలపడే నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అప్రమత్తమైంది. తుపాను ప్రభావంతో రాష్ట్రంలో భారీ వర్షాలు.. ఈదురుగాలులు వీచే అవకాశం ఉండటంతో అధికార యంత్రాంగం హైఅలర్ట్‌లో ఉండాలని హోంమంత్రి అనిత ఆదేశించారు. సోమవారం నుంచి విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని, మంగళ, బుధవారాల్లో కోస్తాంధ్ర జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే సూచనలు ఉన్నాయని తెలిపారు. బుధవారం బాపట్ల--విశాఖ తీరాల మధ్య తుపాను తీరం దాటే అవకాశం ఉందని.. ఆ సమయంలో గంటకు 115 నుంచి 125 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. ప్రభావిత జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, క్షేత్రస్థాయి అధికారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రమాదకరంగా ఉన్న హోర్డింగులను వెంటనే తొలగించాలని.. అవసరమైతే తీరప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ముందస్తు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచాలని హోంమంత్రి అనిత సూచించారు. జిల్లా కంట్రోల్ రూమ్‌ల ద్వారా పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అధికారులకు స్పష్టం చేశారు. మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లరాదని, బీచ్‌లలోకి పర్యాటకుల ప్రవేశాన్ని నిషేధించాలని ఆదేశించారు. సముద్రంలో భారీ అలలు ఎగసిపడే ప్రాంతాల్లో సెల్ఫీలు తీసుకోవడం, ప్రమాదకర కార్యకలాపాలకు పాల్పడటం వంటివి చేయవద్దని ప్రజలకు సూచించారు. రైతులు, ప్రజలు తమ పనుల్లో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, సోషల్ మీడియాలో వచ్చే వదంతులను నమ్మవద్దని, వాటిని ఇతరులకు పంపవద్దని హితవు పలికారు. విపత్తుల నిర్వహణ సంస్థ, ఆర్టీజీఎస్ జారీ చేసే అధికారిక హెచ్చరికలను పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని హోంమంత్రి కోరారు.



తూర్పు మధ్య, ఆనుకొని ఉన్న ఆగ్నేయ బంగాళాఖాతంలో వాయుగుండం.. గడిచిన ఆరు గంటల్లో గంటకు ఐదు కి.మీ వేగంతో కదులుతుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. ఇది ప్రస్తుతానికి విశాఖపట్నంకు 880 కి.మీ, కాకినాడకు 980 కి.మీ, మచిలీపట్నంకు 1080 కి.మీ.,బాపట్లకు 1150 కి.మీ.దూరంలో కేంద్రీకృతమైంది.

ఇవాళ(ఆదివారం) తీవ్ర వాయుగుండం, రేపు(సోమవారం) తుపాన్‌గా బలపడే అవకాశముంది. రేపు (మంగళవారం) ఉదయం నాటికి పశ్చిమమధ్య బంగాళాఖాతంలో తీవ్ర తుపానుగా బలపడే అవకాశం ఉంది. బుధవారం ఉదయానికి అతి తీవ్ర తుపానుగా బలపడే సూచనలు కనిపిస్తున్నాయి. మధ్యాహ్నానికి బాపట్ల-విశాఖపట్నం మధ్య తీరం దాటే అవకాశం ఉంది. తీరం దాటే సమయంలో గంటకు 115-125 కి.మీ గరిష్టంగా 140 కిమీ వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని.. ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ పేర్కొన్నారు.

నేటి నుంచి ఐదు రోజుల పాటు ఏపీలో భారీ వర్షాలు కురిసే అవకాశముందని ఐఎండీ పేర్కొంది. 27, 28 తేదీల్లో అత్యంత భారీ వర్షాలు ఉండే అవకాశం ఉందని.. మత్స్యకారులు ఉన్నఫలంగా



తీరానికి తిరిగి రావాలని ఐఎండీ హెచ్చరించింది. తుపాను తీరానికి దగ్గరయ్యే కొద్దీ గాలుల తీవ్రత అధికంగా ఉంటుందని ఐఎండీ అంచనా వేసింది.

తూర్పుమధ్య, ఆనుకొని ఉన్న ఆగ్నేయ బంగాళాఖాతంలో వాయుగుండం

గడిచిన 6 గంటల్లో గంటకు 5 కిమీ వేగంతో కదులుతున్న వాయు గుండం. ఇది ప్రస్తుతానికి విశాఖ పట్నంకు 880 కి.మీ., కాకినాడ కు 980 కి.మీ., మచిలీపట్నంకు 1080 కి.మీ.,బాపట్లకు 1150 కి.మీ.దూరంలో కేంద్రీకృతమైంది. ఆదివారం తీవ్ర వాయుగుండం, సోమవారం తుపాన్ గా బలపడే అవకాశం ఉందని ప్రఖర్ జైన్, ఎండీ,రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ పేర్కొంది. ఎల్లుండి ఉదయం నాటికి పశ్చిమమధ్య బంగాళాఖాతంలో తీవ్రతుపానుగా బలపడే అవకాశం ఉందని తెలిపింది. బుధవారం ఉదయానికి అతి తీవ్ర తుపానుగా బలపడే సూచనలు మధ్యాహ్నానికి బాపట్ల - విశాఖ పట్నం మధ్య తీరం దాటే అవకాశం తీరం దాటే సమయంలో గంట కు 115-125 కిమీ గరిష్టంగా 140 కిమీ వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని, ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని పేర్కొంది.

రాబోయే తుపాను ముప్పు నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

తగిన ముందస్తు జాగ్రత్తలు అత్యవసర సహాయం కోసం సంప్రదించాల్సిన టోల్ ఫ్రీ నంబర్లు
112, 1070, 1800 425 0101

తుపాను సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు

తుపానుకు ముందు:

- పుకార్లను నమ్మవద్దు; ప్రశాంతంగా ఉండండి, భయపడవద్దు.
- అత్యవసర సమాచారం కోసం మొబైల్ ఫోన్‌లను ఛార్జ్ చేసి ఉంచుకోండి. విపత్తుల సంస్థ హెచ్చరిక హామీలను గమనించండి.
- రేడియో/టీవీ వార్తలు చూడండి, వార్తాపత్రికలు చదవండి.

తరువాయి 2లో



ఎన్నికల వేళ....ట్రాక్టర్లలో 15 కిలోమీటర్లు..

వలస గ్రామాల్లో ఓటర్లకు తిప్పలు

గ్లోబల్ వార్త - ఎటపాక : పోలవరం జిల్లా ఎటపాక మండలం విస్సాపురం పంచాయతీ పరిధిలోని వలస గ్రామాల్లోని ఓటర్లు ఓటు వేసేందుకు 15 కిలోమీటర్ల మేర ట్రాక్టర్లలో వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలైన గొల్లగుప్ప, సగ్గంపాడు, చీమిలివాగు, దొరగట్టు, దేవయ్యగుంపు, చెరువు గుంపు, సాలిబుడప, జగ్గారం, చుక్కల పాడు వలస గ్రామాల పరిధిలో 400 నుంచి 500 మంది వరకు ఓటర్లు ఉన్నారు. వీరంతా ఇప్పుడు జరిగే స్థానిక ఎన్నికల్లో ఓటు వేయా లంటే విస్సాపురం లేదా చలంపాలెం గ్రామా ల్లోని పోలింగ్ కేంద్రాలకు వెళ్లాలి. గొల్లగుప్ప నుంచి విస్సాపురంలోని రెండు పోలింగ్ కేంద్రాలకు వెళ్లాలంటే 15 కిలోమీటర్లు, దొర గట్టు, చుక్కలపాడు, జగ్గారం గ్రామాల ఓటర్లు విస్సాపురం లేదా చలంపాలెంలోని పోలింగ్ కేంద్రాలకు వెళ్లాలంటే 10 కిలోమీటర్లు వెళ్లా లి. అసెంబ్లీ ఎన్నికల సమయంలో మాత్రం సమీపంలోని బండిరేవు గ్రామంలో ఓ పోలిం గ్ కేంద్రం ఏర్పాటు చేస్తున్నారు. కానీ స్థానిక ఎన్నికల సమయాల్లో ఆ పోలింగ్ కేంద్రాన్ని తీసేస్తారు. దీంతో ఎన్నికల వేళ కొంద రు రాజకీయ పార్టీల నాయకులు ఈ గ్రామాల ఓటర్లకు ట్రాక్టర్లు, ఇతర వాహనాలను సమ కూర్చి పోలింగ్ కేంద్రాలకు తరలిస్తున్నారు.



ఏఎస్ఆర్ విమానాశ్రమంలో డీఆర్ఐ తనిఖీలు

4 కిలోల గంజాయి స్వాధీనం

గ్లోబల్ వార్త - విజయనగరం జిల్లా

విజయనగరం జిల్లాలోని ఏఎస్ఆర్ అంతర్జాతీయ విమానాశ్రయంలో విశాఖపట్నం డీఆర్ఐ అధికారులు ఈరోజు (ఆదివారం) తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో సింగపూర్ నుంచి వచ్చిన ప్రయాణికుడి వద్ద హైడ్రోపోనిక్ గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. నిందితుడి నుంచి 4 కిలోల హైడ్రోపోనిక్ గంజాయి పట్టుకున్నారు. కోల్‌కతాకు చెందిన మహ్మద్ ఇమ్రాన్ ఖాన్ (36)ను అరెస్ట్ చేశారు. బ్యాంకాక్ నుంచి గంజాయి సేకరించి సింగపూర్ మీదుగా తరలించినట్లు అధికారులు గుర్తించారు. స్కూట్ విమానంలో ఏఎస్ఆర్ అంతర్జాతీయ విమానాశ్రయానికి నిందితుడు చేరుకున్నాడు. ముందస్తు సమాచారంతో డీఆర్ఐ అధికారులు నిందితుడిని పట్టుకున్నారు. గంజాయిని స్వాధీనం చేసుకుని నిందితుడిని అధికారులు విచారిస్తున్నారు. మట్టి లేకుండా నియంత్రిత వాతావరణంలో సాగు చేసే హైడ్రోపోనిక్ గంజాయిని నిందితుడు తరలిస్తున్నట్లు అధికారుల దర్యాప్తులో తేలింది. ఈ గంజాయికు బ్యాంకాక్ హోల్‌సేల్ మార్కెట్‌లో కిలోకు సుమారు రూ.30 వేల ధర ఉన్నట్లు సమాచారం.

అద్దె చెల్లించడానికి నకిలీ నోట్లు ముద్రించాడు..! ...4లో

బియ్యం అక్రమాలపై సీఐడీ దాడులు

16 మంది మిల్లర్ల అరెస్ట్ ....4లో

స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకే ప్రజలు పట్టం

విజయవాడ నగర మేయర్ పదవికి కూటమి అభ్యర్థిగా బరిలో నిలిచిన వంగవీటి రాధాకృష్ణ



గ్లోబల్ వార్త - విజయవాడ

స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకే ప్రజలు పట్టం కట్టడం ఖాయమని విజయవాడ నగర మేయర్ పదవికి కూటమి అభ్యర్థిగా బరిలో నిలిచిన వంగవీటి రాధాకృష్ణ విశ్వాసం వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచారంలో ప్రజా స్పందన, ఆశీర్వాదమే తనకు, తమ 86 మంది కూటమి అభ్యర్థుల విజయాన్ని తెలియచేస్తుందని అన్నారు. ఆదివారం తూర్పు నియోజకవర్గం పరిధిలోని మాచవరం, మొగల్రాజపురం, క్రీస్తు రాజపురం, గుణదల తదితర ప్రాంతాల్లో కూటమి నేతలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని చిన్ని, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ రావుతో కలిసి వంగవీటి రాధాకృష్ణ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వారికి మహిళలు హారతులు పట్టి స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా వంగవీటి రాధ మాట్లాడుతూ.. ఓ పక్కన అభివృద్ధి మరో పక్కన సంక్షేమంతో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని తెలిపారు. ఓ పక్కన పార్లమెంట్ సభ్యులు.. కేంద్రం నుంచి నిధులు తెప్పిస్తున్నారని చెప్పారు. స్థానిక శాసనసభ్యుడు గద్దె రామ్మోహన్‌తోపాటు బీజేపీ నేతలతో కలిసి ఐక్యంగా వెళ్తున్నామని పేర్కొన్నారు. మూడు పార్టీల తరఫున రిప్రజెంటేషన్ ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఎటువంటి ఇబ్బందులు లేకుండా కార్యకర్తలను, నాయకులను అంతా సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్తామన్నారు. ఎన్నికల ప్రచారంలో తాము ఎక్కడికి వెళ్లినా ప్రజలు తమకు నీరాజనాలు పలుకుతున్నారని చెప్పారు.

కార్పొరేషన్ ఎన్నికల్లో 100 శాతం స్ట్రేక్ రేట్ సాధిస్తాం: ఎంపీ చిన్ని

ఈ రెండేళ్ల కూటమి పాలనలో విజయవాడ నగరంలో ఎంతో అభివృద్ధి జరిగిందని స్థానిక ఎంపీ, టీడీపీ నేత కేశినేని చిన్ని తెలిపారు. వరదల సమయంలో సీఎం చంద్రబాబు చేపట్టిన చర్యల వల్ల ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగలేదని గుర్తు చేశారు. ఈ కొండ ప్రాంతంలో ఇళ్ల పట్టాల సమస్యను పరిష్కరించామని తెలిపారు. గత 50 ఏళ్ల సమస్యను నేడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే శాశ్వత పరిష్కారం చూపిందని పేర్కొన్నారు. సుమారు 26,500 కుటుంబాలకి ఈ కొండ ప్రాంతం చుట్టుపక్కల ఇళ్ల స్థలాలు ఇచ్చామని చెప్పారు. సీఎం చంద్రబాబు కారణంగా నేడు అందరూ లక్షాధికారులుగా కనబడుతున్నారని అన్నారు. కార్పొరేషన్ ఎన్నికల్లో మేయర్ అభ్యర్థి వంగవీటి రాధతోపాటు తమ కూటమిలో 86 మంది అభ్యర్థులు గెలిచి వంద శాతం స్ట్రైక్ రేట్ సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. అందరం సమన్వయంతో పని చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పరిపాలనను ప్రజలంతా మెచ్చుకుంటున్నారని అన్నారు. ఈ కూటమి ప్రభుత్వం మరో 30 సంవత్సరాలు ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారని చెప్పారు. ఇప్పుడు దాకా డబుల్ ఇంజన్ సర్కార్ ఉందని.. ఇక స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిచి త్రిబుల్ ఇంజన్ సర్కార్ రాబోతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. లోకల్ బాడీలో కూడా కూటమి అధికారంలోకి వచ్చి ట్రిబుల్ ఇంజన్ సర్కార్లతో పని చేస్తామని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధి, సంక్షేమం సమపాళ్లలో వెళ్లే విధంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు.

ఓటు వేస్ట్ చేయొద్దు: ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్

విజయవాడ అభివృద్ధి మరింత స్పీడ్‌గా జరగడానికి స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా కూటమి అభ్యర్థులను గెలిపించాలని నగర ప్రజలకు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ స్పష్టం చేశారు. గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రాభివృద్ధి తిరోగమనంలో సాగిందని.. దీనిని ఈ కూటమి ప్రభుత్వం సరి చేసిందని అన్నారు. సీఎం, డిప్యూటీ సీఎం నాయకత్వంలో ప్రభుత్వం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని తెలిపారు. ఈ ఎన్నికల్లో కూటమి గెలిస్తే.. మూడు ఇంజిన్లతో శరవేగంగా అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతాయని విశ్వాసం వ్యక్తం చేశారు. ఏ ఓటు కూడా వేస్ట్ చేయొద్దని ప్రజలకు టీడీపీ ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. కేంద్రంలోని మోదీ సహకారంతో భారీగా నిధులు తెచ్చి అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నామని వివరించారు. ఈ ప్రభుత్వానికి మరింత చేయుతను ఇవ్వల్సిందిగా ప్రజలని ఆయన కోరారు. ఎక్కడ సైకిల్, గ్లాసు, కమలం గుర్తు కనపడినా.. వాటికి మాత్రమే ఓటు వేయ్యాలని ప్రజలకు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ సూచించారు.



నీళ్లు తాగుతున్న చిరుత.. సడన్‌గా గాల్లోకి లేచిన మొసలి

అడవిలో జరిగే కొన్ని సంఘటనలు చాలా సహజ సిద్ధంగా ఉంటాయి. జంతువుల మధ్య పోరాటం, ప్రకృతి విపత్తులకు సంబంధించిన దృశ్యాలు ఆసక్తితోపాటు ఆశ్చర్యాన్ని కలిగిస్తాయి. అందుకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారతాయి. అలాంటి ఓ వీడియో వైరల్ అవుతోంది. నీటిని తాగేందుకు చెరువు వద్దకు చిరుత వచ్చింది. ప్రశాంతంగా నీరు తాగుతోంది. అంతలో నీటిలోని ముసలి అమాంతం ఆ చిరుతపై దాడి చేసింది. చిరుత తప్పించుకునేందుకు ప్రయత్నించింది. కానీ ముసలి.. తన నోటితో దానిని బలంగా పట్టుకుంది.అనంతరం నీటిలోకి చిరుతను అత్యంత వేగంగా లాక్కెళ్లింది. ముసలి నోటికి చిక్కిన చిరుత గిలగిల తనుకుంటుంది. ఎలాగైనా ప్రాణాలతో బయట పడాలని తీవ్రంగా ప్రయత్నిస్తోంది. అయినా చిరుతను ఆ ముసలి విడిచిపెట్టలేదు. ఈ వీడియోను ఏఓబతీశీఅస్త్ర-17ఎ అనే యూజర్ ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేశారు. ఇప్పటికే ఈ వీడియోను లక్షలాది మంది వీక్షించి.. లైకులు కొట్టారు. ఈ వీడియోపై నెటిజన్లు తమదైన శైలిలో కామెంట్లు చేస్తున్నారు. ముసలి ప్రమాదకరమైదని అని ఒకరు అభివర్ణించారు. చిరుత చాలా వాటిని వేటాడుతోంది. కానీ ఈ రోజు అది బాధితురాలు అయిందని పేర్కొన్నారు.



ఎస్ఐ ప్రియాంకపై చర్యలు

గ్లోబల్ వార్త – చిలకలూరిపేట: మాజీ మంత్రి విడదల రజినిపై దౌర్జన్యానికి పాల్పడిన చిలకలూరి పేట రూరల్ ఎస్ఐ కె. లేఖా ప్రియాంకపై ఎస్ఈసీ శాఖాపరమైన చర్యలకు ఆదేశించింది. శుక్రవారం జరిగిన సంఘటన గురించి మీడియా ద్వారా తెలుసుకున్న ఎన్నికల సంఘం సంబంధిత ఎస్ఐపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని పల్నాడు జిల్లా ఎస్పీని ఆదేశించింది. ఈ నేపథ్యంలో ఎస్ఐను ఎన్నికల విధులతోపాటు అన్ని విధుల నుంచి కూడా ఎస్పీ తప్పించారు. ఆమెను వీఆర్‌కు పంపినట్లు సమాచారం.

అవధూత్ సాథేపై సెబీ వేటు

ఇన్వెస్టర్లకు రూ.546 కోట్లు రిఫండ్ చేయాలని ఆదేశం

సామాజిక మాధ్యమాల ద్వారా పెట్టుబడి సలహాలిచ్చే ప్రముఖ ఫైనాన్షియల్ ఇన్‌ఫ్లుయెన్సర్ (ఫిన్‌ఫ్లుయెన్సర్) అవధూత్ సాథేపై మార్కెట్ నియంత్రణ మండలి సెబీ వేటు వేసింది. స్టాక్ మార్కెట్ పాఠాల బోధన ముసుగులో పెట్టుబడి సలహాలు, రీసెర్చ్ అనలిస్ట్ సేవలందించేందుకు ఇన్వెస్టర్ల నుంచి వసూలు చేసిన రూ.546.17 కోట్ల సొమ్మును, రూ.67.87 కోట్ల వడ్డీతో కలిపి తిరిగిచ్చేయాలని ఆయనకు చెందిన అవధూత్ సాథే ట్రేడింగ్ ప్రైవేట్ లిమిటెడ్ (ఏఎ?సటీఏపీఎల్)ను సెబీ ఆదేశించింది. అంతేకాదు, ఏఎ?సటీఏపీఎల్‌తో పాటు సాథేను రెండేళ్ల పాటు లేదా ఇన్వెస్టర్ల సొమ్ము రిఫండ్ చేసే వరకు (ఏది తర్వాత ఐతే అది) సెక్యూరిటీస్ మార్కెట్ నుంచి నిషేధించింది. అలాగే, ఈ అకాడమీ, దాని వ్యవస్థాపకుడు అవధూత్ సాథే, డైరెక్టర్ గౌరీ అవధూత్ సాథేపై మొత్తం రూ.11.5 కోట్ల జరిమానా కూడా విధించింది.

అదిష్ఠానం పిలుపు

(మొదటి పేజీ తరువాయి)

తెలుస్తోంది. ఇక నవంబర్‌లో అమిత్ షా, డిసెంబర్‌లో ప్రధాని మోదీ తెలంగాణలో పర్యటించనున్నారని సమాచారం. ఇప్పటికే ఉత్తర తెలం గాణలో బీజేపీ బలంగా ఉంది. అలాగే మిగిలిన ప్రాంతంలో కూడా పార్టీని మరింత బలోపేతం చేయడం ద్వారా అధికారం అందుకోవడమే లక్ష్యంగా బీజేపీ పావులు కదుపుతోంది. మరోవైపు తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ వరుసగా రెండో సారి అధికారం అందు కోవాలని ఆలోచనతో ముందుకు సాగు తోంది. ఇక పదేళ్లు పాలించి.. ప్రస్తుతం ప్రతి పక్షానికి పరిమితమైన బీఆర్ఎస్ పార్టీ మళ్లీ పూర్వ వైభవం కోసం తన వంతు ప్రయత్నాలు ప్రారంభించింది. అలాంటి వేళ.. రాష్ట్రంలో అధికార పీఠాన్ని కైవసం చేసుకోవడమే లక్ష్యంగా బీజేపీ గట్టిగా ప్రయత్నాలు చేస్తోంది.

ఏపీకి తుపాను ముప్పు

(మొదటి పేజీ తరువాయి)

– విలువైన పత్రాలు, సర్టిఫికెట్లను
వాటర్ ప్రూఫ్ కవర్లలో భద్రపరుచుకోండి.
– అత్యవసర వస్తు సామగ్రిని ముందే సిద్ధం చేసుకోండి.
– ఇంటి పైకప్పును భద్రపరుచుకోండి, అవసరమైన మరమ్మతులు పూర్తి చేయండి.
– వరదలు/ఉప్పెన ముప్పు ఉంటే వెంటనే ఎత్తైన, సురక్షితమైన ఆశ్రయ ప్రాంతానికి వెళ్లండి.
– కనీసం ఒక వారానికి సరిపడా ఆహారం, తాగునీరు నిల్వ ఉంచుకోండి.
– తలుపులు, కిటికీలను సురక్షితంగా మూసివేయండి.
– అధికారులు సూచించిన వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లండి.
– తుపాను సమయంలో (ఇంట్లో ఉంటే):
– ఎలక్ట్రికల్ మెయిన్ స్విచ్ ఆఫ్ చేయండి; గ్యాస్ కనెక్షన్లను తొలగించండి.
– తలుపులు, కిటికీలు మూసి ఉంచండి.
– ఇల్లు సురక్షితం కాకపోతే ముందే సురక్షిత షెల్టర్‌కు చేరుకోండి.
– కాచి చల్లార్చిన/క్లోరినేటెడ్ నీరు మాత్రమే తాగానండి.
– భవనం దెబ్బతినే సూచనలు ఉంటే బలమైన టేబుల్ లేదా బెంచ్ కింద మిమ్మల్ని మీరు రక్షించుకోండి.
తుపాను సమయంలో (బయట ఉంటే):
– దెబ్బతిన్న లేదా పాత భవనాల్లోకి వెళ్లవద్దు.
– చెట్లు, విద్యుత్ స్తంభాల కింద ఎప్పుడూ నిలబడవద్దు.
– గాలి తగ్గినా తుపాను ముగిసిందని అనుకోవద్దు; అధికారులు 'ఆల్ క్లియర్' ప్రకటించే వరకు వేచి ఉండండి.
తుపాను తరువాత:
– కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తాగండి.
– అధికారిక సమాచారం వచ్చేవరకు షెల్టర్ వదిలి బయటకు/ఇంటికి వెళ్లవద్దు.
– తెగిపడిన విద్యుత్ తీగలు, విరిగిన స్తంభాల పట్ల తీవ్ర జాగ్రత్త వహించండి.
– దెబ్బతిన్న ఎలక్ట్రానిక్ వస్తువులను ఎలక్ట్రీషియన్ తనిఖీ చేసిన తర్వాతే వాడండి.
మత్స్యకారులు చేయవలసినవి:
– సముద్రంలోకి వేటకు ఎట్టి పరిస్థితుల్లోనూ వెళ్లవద్దు.
– మొబైల్ ఫోన్లను ఎప్పుడూ ఛార్జ్ చేసి ఉంచుకోండి.
– అదనపు బ్యాటరీలతో రేడియోను సిద్ధంగా ఉంచుకోండి.
పడవలు / తెప్పలను సురక్షితమైన ప్రాంతంలో బలమైన తాడుతో కట్టి ఉంచండి.

– మేనేజింగ్ డైరెక్టర్, రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ




నామినేషన్ల స్క్రూటినీలో కూటమి కుట్రలు

గ్లోబల్ వార్త – వైఎస్సార్ కడప జిల్లా: కడప జడ్పీటీసీ నామినేషన్ల స్క్రూటినీలో కూటమి సర్కార్ సర్కార్ కుట్రలకు తెరలేపింది. వైఎస్సార్‌సీపీ వేసిన నామినేషన్లలో 10 జడ్పీటీసీ స్థానాల నామి నేషన్లను రిటర్నింగ్ అధికారి పెండింగ్‌లో పెట్టారు. వీరబల్లి, సుండుపల్లి, కొండాపురం, పోరుమామిళ్ల, చక్రాయపేట, జమ్మలమడుగు, మైలవరం, వేంపల్లి, తోండూరు నామినేషన్లను కారణాలు చెప్పకుండానే పెండింగ్‌లో ఉంచారు. ఎందుకు పెండింగ్‌లో పెట్టారో, రిజెక్ట్ చేశారో తెలపాలని వైఎస్సార్‌సీపీ డిమాండ్ చేస్తోంది,కారణాలు తెలిపే నివేదిక ఇస్తే అప్పీలు చేసుకుంటామని వైఎస్సార్‌సీపీ కోరగా.. సమాధానం చెప్పకుండా రిటర్నింగ్ అధికారి పెండింగ్‌లో ఉంచారు. పచ్చ పార్టీ నేతలతో ఒత్తిడితో పెండింగ్‌లో పెడుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికే కారణాలు లేకుండా నాలుగు నామినేషన్ల తిరస్కరించగా.. మరో 10 మండలాల వైఎస్సార్‌సీపీ నామినేషన్లు పెండింగ్‌లో పెట్టారు. నామినేషన్లు వేసే సందర్భంలో అడ్డుకునే కుట్రలు చేసిన టీడీపీ గూండాలు.. ఏడుగురు అభ్యర్థుల పత్రాలను చించివేశారు.

జడ్పీటీసీ 32 స్థానాల్లో నామినేషన్ పడటంతో అవాక్కయిన టీడీపీ.. ఎలాగైనా నామినేషన్లు తిరస్కరించి గెలవాలనే కుట్రకు తెరతీసింది. 32 స్థానాల్లో ఎన్నికలు జరిగితే జడ్పీ చైర్మన్ స్థానాన్ని వైఎస్సార్‌సీపీ కైవసం చేసుకుంటుందనే భయంలో టీడీపీ ఉంది. దీంతో స్క్రూటినీ పూర్తయిన తర్వాత కుట్రకు అధికారులు తెరలేపారు. పెండింగ్‌లో పెట్టిన నామినేషన్లను వెంటనే ఆమోదించాలని వైఎస్సార్‌సీపీ డిమాండ్ చేస్తోంది.

పీఓకే ఖాళీ చేయాల్సిందే.. పాక్‌కు భారత్ గట్టి కౌంటర్



ఐరాస వేదికగా భారత్‌పై బురద జల్లాలనుకున్న పాకిస్థాన్‌కు భారత్ గట్టి కౌంటర్ ఇచ్చింది. ఇతరులకు నీతులు చెప్పే ముందు.. సొంత దేశ ప్రజల సంక్షేమంపై దృష్టి పెట్టాలంటూ చురకలు అంటించింది. జమ్ముకశ్మీర్ భారత్‌లో అంతర్భాగమని స్పష్టం చేస్తూ.. పాకిస్థాన్ అక్రమ ఆధీనంలోని భూభాగాలను ఖాళీ చేయాలని తేల్చిచెప్పింది. ఇదే సమయంలో అంతర్జాతీయ వేదికను ప్రచారానికి ఉపయోగించుకోవడం మానుకోవాలని హితవు పలికింది.ఐక్యరాజ్యసమితి వేదికగా పాకిస్థాన్ మరోసారి ప్రచారానికి దిగిందని భారత్ తీవ్రంగా అభ్యంతరం తెలిపింది. ఐక్యరాజ్యసమితిలో భారత శాశ్వత ప్రతినిధి బృందం తరఫున ఫస్ట్ సెక్రటరీ రఘూ పూరి మాట్లాడుతూ.. పాకిస్థాన్ ప్రతినిధులు వారి దేశ ప్రజల సంక్షేమంపై దృష్టి పెట్టాలని సూచించారు. సైనిక నాయకత్వం ఆదేశాలను అనుసరించడం కంటే ప్రజల సమస్యలకు ప్రాధాన్యం ఇవ్వాలని వ్యాఖ్యానించారు. ఐరాస వేదికను ప్రచారానికి ఉపయోగించుకోవడం పాకిస్థాన్‌కు అలవాటుగా మారిందని విమర్శించారు. అలాగే, జమ్ముకశ్మీర్ భారత్‌లో అంతర్భాగమని, విడదీయలేని భాగమని పునరుద్ఘాటించింది. అంతేకాదు.. పాకిస్థాన్ అక్రమ ఆధీనంలో ఉన్న భూభాగాలను వెంటనే ఖాళీ చేయాలని డిమాండ్ చేసింది. ఐరాస జనరల్ అసెంబ్లీ మూడో కమిటీలో జరిగిన మైనారిటీ హక్కులపై చర్చ సందర్భంగా భారత్ ఈ వ్యాఖ్యలు చేసింది. అలాగే, మైనారిటీల హక్కుల పరిరక్షణ ప్రధానంగా ఆయా దేశాల సార్వభౌమ బాధ్యత అని భారత్ పేర్కొంది. మతపరమైన, భాషాపరమైన మైనారిటీల హక్కులకు భారత రాజ్యాంగం రక్షణ కల్పిస్తోందని రఘూ పూరి వివరించారు. దేశ అభివృద్ధిలో మైనారిటీలు కీలక పాత్ర పోషించారని, ప్రభుత్వ అత్యున్నత స్థాయిలతో పాటు వివిధ కీలక సంస్థల్లోనూ తమ సేవలు అందించారని గుర్తుచేశారు.

ఓట్లడిగేందుకు ఏ ముఖం పెట్టుకుని వచ్చారు?

ధర్మవరం(శ్రీసత్యసాయి జిల్లా) : "మీ ప్రభుత్వం వచ్చాక పథకాలన్నీ మీరు, మీ కార్యకర్తలే దక్కించుకున్నారు. అన్ని అర్హతలున్నా మమ్మల్ని విస్మరించారు. నేతన్నల పేరుతోనూ మీరే దోచుకుతిన్నారు. అర్హులకు 'నేతన్ననేవలో' పథకం అందకుండా చేశారు. పోనీ పట్టణంలో ఏమైనా అభివృద్ధి చేశారా అంటే అదీ లేదు. ఇప్పుడు ఏ ముఖం పెట్టుకుని మమ్మల్ని ఓట్లు అడిగేందుకు వచ్చారు" అంటూ ధర్మవరం ప్రజలు టీడీపీ కౌన్సిలర్ అభ్యర్థులను కడిగిపారేస్తున్నారు. ధర్మవరం మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న కూటమి పార్టీ అభ్యర్థులు ఆయా వార్డుల్లో ప్రచారాలకు వెళ్తుంటే ఓటర్లు తిరగబడి ప్రశ్నిస్తున్నారు. శనివారం 4వ వార్డులో టీడీపీ కౌన్సిలర్ అభ్యర్థి ప్రచారానికి వెళ్లగా కొందరు ఇళ్లలోంచి బయటకు కూడా రాలేదు. మరికొందరు ఓటర్లు ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. ఏం చేశారని మీకు ఓట్లెయ్యాలో చెప్పాలంటూ నిలదీశారు. మగ్గాలున్న తమకు కాకుండా ఆటో డ్రైవర్లకు, మెకానిక్‌లకు 'నేతన్న సేవలో' పథకం డబ్బులు పడ్డాయంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో తాము ఎన్నిసార్లు ఫోన్లు చేసినా కనీసం ఎత్తలేదని, చేనేత పథకం కింద డబ్బులు పడలేదని స్వయంగా వచ్చి విన్నవించినా పట్టించుకోలేదని...ఇప్పుడు మాత్రం ఓట్లు అడిగేందుకు ఎలా వచ్చారంటూ నిలదీశారు. దీంతో వారికి ఏం సమాధానం చెప్పాలో తెలియని కూటమి అభ్యర్థులు అక్కడి నుంచి మెల్లగా జారుకున్నారు. కూటమి అభ్యర్థులను ఓటర్లు ప్రశ్నలతో ఉక్కిరిబిక్కిరి చేసిన వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి.



కడప 52వ డివిజన్‌లో జోరుగా కూటమి ఎన్నికల ప్రచారం

గ్లోబల్ వార్త – వైఎస్సార్ కడప జిల్లా

కడప నగర మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కూటమి మేయర్ అభ్యర్థి మల్లి సువర్ణ గెలుపును కాంక్షిస్తూ టీడీపీ జోనల్ కో-ఆర్డినేటర్ శ్రీ రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డి గారు, కూటమి నాయకులు మరియు కార్యకర్తలతో కలిసి 52వ డివిజన్‌లో ముమ్మర ప్రచారం నిర్వహించారు. రవీంద్ర నగర్‌లోని కమల్ ఫ్యాన్సీ స్టోర్ వద్ద నుంచి ప్రచారాన్ని ప్రారంభించిన వారు, కూటమి శ్రేణులతో కలిసి ఇంటింటికీ తిరుగుతూ స్థానిక ప్రజలను ఆప్యాయంగా పలకరించారు. డివిజన్ పరిధిలోని సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కడప నగర సమగ్రాభివృద్ధి, మెరుగైనడ్రైనేజీ, తాగునీరు, రోడ్ల వంటి మౌలిక సదుపాయాల కల్పన, స్వచ్ఛమైన పాలన కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని పేర్కొన్నారు. కడప నగర రూపురేఖలు మార్చేందుకు, ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ సేవ చేసేందుకు కూటమి మేయర్ అభ్యర్థి మల్లి సువర్ణ గారికి మీ అమూల్యమైన ఓటును సైకిల్ గుర్తుపై వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో కూటమి ముఖ్య నాయకులు, కార్యకర్తలు డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

జూపూడి ప్రభాకరరావును మర్యాదపూర్వకంగా కలిసిన డాక్టర్ మైనంపాటి ఏసురత్నం



గ్లోబల్ వార్త – నెల్లూరు: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్సీ, నెల్లూరు జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల అబ్జర్వర్ శ్రీ జూపూడి ప్రభాకరరావు గారిని జై భీమ్ రావ్ భారత్ పార్టీ నెల్లూరు జిల్లా అధ్యక్షుడు డాక్టర్ మైనంపాటి యేసురత్నం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు పార్టీ టీమ్ సభ్యులు తలారి వెంకటయ్య, రామిశెట్టి రఘునాథ్, జంగం తిరుపతయ్య, ఆమారి మల్యాద్రి, వట్టికాల ఫణీంద్ర తదితరులు పాల్గొన్నారు. ఈ మర్యాదపూర్వక భేటీ సందర్భంగా పరస్పరం అభిప్రాయాలను పంచుకున్నారు. నెల్లూరు జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో జూపూడి ప్రభాకరరావు పర్యటన సందర్భంగా ఈ సమావేశం జరిగింది.

విజయవంతంగా 'ఆపరేషన్ ట్రైడెంట్'

రూ.100 కోట్ల హవాలా గుట్టు రట్టు

దేశంలో మాదక ద్రవ్యాల రవాణా, విక్రయాలపై కేంద్రం పంజా విసిరింది. దాదాపు 3 రాష్ట్రాల్లో ఏకకాలంలో ఆపరేషన్లు నిర్వహించి 18 మంది అంతర్జాతీయ డ్రగ్స్ మాఫియా సభ్యులను అరెస్ట్ చేసింది. వివరాల్లోకి వెళితే..2029 డిసెంబర్ 31 నాటికి దేశాన్ని 'డ్రగ్స్ రహిత భారత్' గా రూపొందించాలనే లక్ష్యంతో కేంద్ర హోంశాఖ చేపట్టిన 'ఆపరేషన్ ట్రైడెంట్' విజయవంతంగా ముందుకు సాగుతోంది. భారత్, మయన్మార్, బంగ్లాదేశ్ సరిహద్దుల గుండా కొనసాగుతున్న అంతర్జాతీయ డ్రగ్స్ స్మగ్లింగ్‌ను పూర్తిగా తుడిచివేయడానికి ప్రభుత్వం ఈ ఆపరేషన్ చేపట్టింది. ఇందులో భాగంగా మణిపూర్, అసోం, మిజోరం 3 రాష్ట్రాల్లోని 38 ప్రాంతాల్లో ఏకకాలంలో దాడులు నిర్వహించింది. విజయవంతంగా కొనసాగిన ఈ ఆపరేషన్‌లో పోలీసులు అంతర్జాతీయ డ్రగ్స్ స్మగ్లింగ్ నెట్‌వర్క్‌ను ఛేదించారు. రూ.100 కోట్ల హవాలా గుట్టును రట్టు చేసి 1,424 బ్యాంక్ అకౌంట్లను సీజ్ చేశారు. 18 మంది అంతర్జాతీయ డ్రగ్స్ స్మగ్లర్లను అరెస్ట్ చేసి వారి నుంచి 500 డిటొనేటర్లు స్వాధీనం చేసుకున్నారు.



హిట్లర్‌ను తలపిస్తున్న చంద్రబాబు: రవీంద్రనాథ్‌రెడ్డి

గ్లోబల్ వార్త – వైఎస్సార్ జిల్లా: జంగిల్ రాజ్ ప్రభుత్వం, రెడ్ బుక్ రాజ్యాంగం ప్రస్తుతం నడుస్తోందని వైఎస్సార్‌సీపీ నేత పి.రవీంద్రనాథ్ రెడ్డి మండిపడ్డారు. ఆదివారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. హిట్లర్‌ను మించిన విధంగా చంద్రబాబు వ్యవహరిస్తున్నారంటూ దుయ్యబట్టారు. సామాన్య ప్రజలు సైతం బతికే పరిస్థితి లేదు. ఈ ఎన్నికల్లో వారి అరాచకాలు తారా స్థాయికి చేరాయి" అని రవీంద్రనాథ్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారుదేశమంతా రాష్ట్రంలోని అరాచకాలపై స్పందిస్తున్నారు. చంద్రబాబును విమర్శించడానికి ఇక మాటలు కూడా చాలడం లేదు. అసలే నువ్వు చరిత్ర హీనుడివి.. ఇప్పుడు అంతకంటే దిగజారావు. ఈ ఎన్నికల్లో ఎక్కడ చూసినా గూండాయిజమే. నామినేషన్లు కూడా వేయనివ్వడం లేదు. అధికారుల కళ్ల ముందే అరాచకాలు జరుగుతున్నా పట్టించుకునే పరిస్థితి లేదు. చివరికి మహిళా అభ్యర్థుల పట్ల కూడా అసభ్యంగా ప్రవర్తిస్తున్నారు" అంటూ రవీంద్రనాథ్‌రెడ్డి మండిపడ్డారు. "మేం అధికారంలో మేము ఇలానే అనుకుని ఉంటే మీ వాళ్లు బయట తిరిగే వారే కాదు. సార్వత్రిక ఎన్నికల్లో ఈవీఎంల ద్వారా మీరు గెలిచారు తప్ప మీకు అంత సీన్ లేదని అన్నారు.

పులివెందుల మున్సిపల్ అభివృద్ధి కూటమితోనే సాధ్యం



గ్లోబల్ వార్త – పులివెందుల

పులివెందుల మున్సిపాలిటీ లోని ఇస్లాంపురం విధి 12వ వార్డులో వైకాపాకు ఎదురుదెబ్బ – టీడీపీలోకి చేరికలు జరుగుతున్నాయని పులివెందుల టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి పేర్కొన్నారు. ఈ సందర్భంగా పార్టీలోకి చేరిన వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా బీటెక్ రవి మాట్లాడుతూ ఈ వార్డులో బలమైన వ్యక్తి, అనేక కుటుంబాలతో సంబంధాలు ఉన్న అన్వర్ బాషా మరియు ఆయన స్నేహితులు, కుటుంబ సభ్యులు తెలుగుదేశం పార్టీలో చేరారు. ముస్లిం కుటుంబాలలో చదువుకునే పిల్లలు ఎక్కువమంది ఉన్నారని, గతంలో ఎన్టీ రామారావు ఒక్కరికే ఇస్తే అమ్మఒడి రూపంలో తల్లులకు వందనం పేరుతో పిల్లలందరికీ ఆ పథకం అందేలా చేశారని పేర్కొన్నారు.మున్సిపల్ ఎన్నికలలో 12వ వార్డులో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న అక్రమ్ అనే వ్యక్తిని గెలిపించే బాధ్యత తీసుకుంటున్నట్లు తెలిపారు. పులివెందుల మున్సిపాలిటీ లో కూటమి అభ్యర్థులు 20 మంది కౌన్సిలర్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని, ధ్రువీకరణ పత్రాలు కూడా తీసుకువచ్చా రని చెప్పారు. గత 40 సంవత్సరాలుగా పులివెందులలో తాగునీరు, డ్రైనేజీ సమస్యలు అలాగే ఉన్నాయని, అధికార పార్టీకి కౌన్సిల్‌లో మెజారిటీ లేనందున అభివృద్ధి కోసం తాము కూడా ఒక అవకాశం ఇవ్వాలని కోరారు. అన్వర్ కి, వారి స్నేహితులకు, కుటుంబ సభ్యులకు తెలుగుదేశం పార్టీలోకి మనస్ఫూర్తిగా ఆహ్వానం పలుకుతున్నాము. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకుడు తూగుంట్ల మధుసూదన్ రెడ్డి వార్డు ప్రజలు తెలుగుదేశం కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



పులివెందులలో ఎన్నికల ప్రచారం..

గ్లోబల్ వార్త – పులివెందుల

పులివెందుల మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో చైర్మన్ అభ్యర్థి తూగుట్ల గీత కుమారి, కూటమి కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ పులివెందుల మాజీ జడ్పీటీసీ మారెడ్డి లతా రెడ్డి పులివెందుల మున్సిపాలిటీ లోని 20వ వార్డులో కూటమి కౌన్సిలర్ అభ్యర్థి మునివర్ధన్ యాదవ్ కి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకుని, కూటమి అభ్యర్థులకు మద్దతు తెలిపి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

సులభంగా రిఫండ్ ప్రక్రియ..


జీఎస్‌టి కౌన్సిల్ సమావేశం ఇటీవల తీసుకున్న పలు ముఖ్య నిర్ణయాల గురించి ఇప్పటికే తెలుసుకున్నాం. మరికొన్ని విషయాలు మీకోసం..



ఎగమతి దారులకు.. ఇన్వర్టెడ్ డ్యూటీ (ముడి సరుకు మీద ఎక్కువ పన్ను, తయారైన వస్తువు మీద తక్కువ పన్ను ఉంటే వ్యాపారాలు)లో ఉన్న వారికి రిఫండ్ ప్రక్రియ సులభతరం చేశారు. ఇప్పటి వరకు ఉన్న విధానం ప్రకా రం.. రిఫండ్ దరఖాస్తు అందినట్లుగానీ, అందులో లోపాలు ఉన్నట్లు గానీ తెలియజేయటానికి ఇప్పటి వరకు 15 రోజుల గడువు ఉండగా దాన్ని 10 రోజులకు తగ్గించారు. ఆలోపు అధికారి స్పందించకపోతే దరఖాస్తు అందినట్లే భావిస్తారు. ఎగుమతులు, ఇన్వర్టెడ్ డ్యూటీ రిఫండ్స్‌లో సిస్టమ్ రిస్క్ పరిశీలన జరిపి, 90 శాతం మొత్తాన్ని అధికారి ప్రమేయం లేకుండా తాత్కాలికంగా మంజూరు చేయాలని ప్రతిపాదించారు. ఇక ముడి సరుకు మీద ఎక్కువ పన్ను, తయారైన వస్తువు మీద తక్కువ పన్ను ఉన్నప్పుడు.. అంటే ఇన్వర్టెడ్ డ్యూటీ ఉన్నప్పుడు, మిగిలిపోయిన ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ (ఐటీసీ)ని రిఫండ్‌గా తీసుకునే సందర్భంలో కేవలం ముడి సరుకు మీద అంటే ఇన్‌పుట్స్ మీద చెల్లించిన పన్నును మాత్రమే పరిగణనలోకి తీసుకునే వారు. ఫ్యాక్టరీ లేదా ఆఫీస్ అద్దె, సరుకు రవాణా, జాబ్ వర్క్, సెక్యూరిటీ, కన్సల్టెన్సీ, మార్కెటింగ్, పబ్లిసిటీ లాంటి సేవల మీద వ్యాపారి 18 శాతం పన్ను చెల్లించినప్పటికీ, ఆ క్రెడిట్‌ను రిఫండ్ లెక్కలోకి తీసుకోకపోవటంతో రిఫండ్ తక్కువ వచ్చేది. వ్యాపార వర్గాలు దీనికి సంబంధించి చాలా కాలంగా వినతులు చేస్తూ వస్తున్నాయి. ఈ విషయంలో నిర్ణయం తీసుకోవాల్సింది ప్రభుత్వమే అని సుప్రీంకోర్టు కూడా గతంలో అభిప్రాయపడింది. ఇప్పుడు కొత్త నిర్ణయం ప్రకారం ఇన్‌పుట్ సర్?్వసలను కూడా రిఫండ్ ప్రక్రియలో భాగం చేయనున్నారు. ఇక్కడ గుర్తుంచుకోవాల్సిన విషయాలు రెండు ఉన్నాయి.

మొదటిది.. ఈ సదుపాయం ఈ ఏడాది నవంబరు 1 నుంచి తీసుకునే సేవల క్రెడిట్‌కు మాత్రమే వర్తిస్తుంది. అంతకుముందు తీసుకున్న క్రెడిట్‌ను ఈ పద్ధతిలో రిఫండ్ కోరలేరు. రెండోది.. అసలు ఇన్వర్టెడ్ డ్యూటీ ఉందా లేదా అనేది మాత్రం ఇప్పటి లాగానే ముడి సరుకు పన్ను రేటును, అమ్మే వస్తువు పన్ను రేటును పోల్చి నిర్ణయిస్తారు. అంటే ముడి సరుకు మీద తక్కువ పన్ను ఉండి, కేవలం సేవల మీద ఎక్కువ పన్ను ఉన్నంత మాత్రాన ఇన్వర్టెడ్ డ్యూటీ కిందకు రాదు. అలాగే యంత్రాల వంటి క్యాపిటల్ గూడ్స్ విషయానికి వస్తే.. ఎగుమతిదారులకు గానీ, ఇన్వర్టెడ్ డ్యూటీ ఉన్న వారికి గానీ వాటి మీద చెల్లించిన పన్నుకు ఇప్పటి వరకు రిఫండ్ అవకాశం లేదు. కొత్తగా ఉత్పత్తి యూనిట్ పెట్టే వారికి, ఉన్న యూనిట్‌ను విస్తరించే వారికి ఇది పెద్ద భారం. ఇకపై 2027 ఏప్రిల్ 1 నుంచి తీసుకునే క్యాపిటల్ గూడ్స్ క్రెడిట్‌కు కూడా రిఫండ్ లభిస్తుంది. జీఎ?సటీ చట్టం ప్రకారం ఏదేనీ ఒక యంత్రం మీద అంటే క్యాపిటల్ గూడ్స్ మీద క్రెడిట్ తీసుకుంటే దాని కాలపరిమితి 60 నెలలుగా లెక్కిస్తారు. కాబట్టి ఒకేసారి కాకుండా ఆ క్రెడిట్‌లో 60వ వంతు భాగాన్ని ప్రతి నెల రిఫండ్ కోసం పరిగణనలోకి తీసుకోవచ్చు.

అకౌంటులోకి డబ్బులు... రైతులకు తీపి కబురు



గ్లోబల్ వార్త – అమరావతి : పిఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకం కింద 24వ విడత సాయం కోసం ఎదురుచూస్తున్న రైతులకు కేంద్ర ప్రభుత్వం కీలక సమాచారం అందించింది. అక్టోబర్ 30న అర్హులైన రైతుల బ్యాంకు ఖాతాల్లో రూ.2,000 జమ చేయనున్నట్లు పీఎం కిసాన్ అధికారిక సామాజిక మాధ్యమ ఖాతా ద్వారా తాజాగా ప్రకటించింది. ఈ-కేవైసీ, ఆధార్ అనుసంధానం, భూమి వివరాల ధ్రువీకరణ వంటి అంశాలు సక్రమంగా ఉన్నాయో లేదో ముందుగానే తనిఖీ చేసుకోవాలని సూచించింది.ఏడాదికి రూ.6,000 సాయం. కేంద్ర ప్రభుత్వం రైతు కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలిచేందుకు పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకాన్ని అమలు చేస్తోంది. ఈ పథకం కింద అర్హులైన భూమి కలిగిన రైతు కుటుంబాలకు ఏడాదికి రూ.6,000 అందిస్తారు. ఈ మొత్తాన్ని రూ.2,000 చొప్పున మూడు విడతల్లో నేరుగా బ్యాంకు ఖాతాలకు బదిలీ చేస్తారు. చివరిగా 2026 జూన్ 20న ఈ పథకం 23వ విడతను విడుదల చేశారు. ఇప్పుడు 24వ విడతను అక్టోబర్ 30న విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. అయితే, రైతులందరికీ చెల్లింపులు సజావుగా అందాలంటే వారి రికార్డుల్లో ఎలాంటి లోపాలు లేకుండా చూసుకోవడం ముఖ్యం.

మీకు వస్తుందో లేదో ఇలా చూసుకోండి..

రైతులు తమకు 24వ విడత సాయం అందుతుందో లేదో తెలుసుకోవడానికి పీఎం కిసాన్ అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించాలి. ఇందుకోసం..

మొబైల్ లేదా కంప్యూటర్‌లో పీఎం కిసాన్ వెబ్‌సైట్‌ను తెరవండి. రిజిస్ట్రేషన్ నంబర్‌ను నమోదు చేసి, తెరపై కనిపించే ధ్రువీకరణ కోడ్‌ను పూర్తి చేయండి. అవసరమైతే నమోదిత మొబైల్ నంబర్‌కు వచ్చే ఓటీపీతో ధ్రువీకరించండి. చెల్లింపు వివరాలను పరిశీలించండి. ఈ-కేవైసీ స్థితి, భూమి వివరాల ధ్రువీకరణ, బ్యాంకు ఖాతా సంబంధిత వివరాలు, చెల్లింపు స్థితిని పరిశీలించండి. ఏదైనా లోపం కనిపిస్తే దాన్ని సరిచేసుకోండి.

ఈ-కేవైసీ పూర్తి చేయడానికి మూడు మార్గాలు

పీఎం కిసాన్ పథకంలో ఈ-కేవైసీ తప్పనిసరి. రైతులు తమకు అనుకూలమైన పద్ధతిలో దీన్ని పూర్తి చేయవచ్చు.

ఓటీపీ ద్వారా: పీఎం కిసాన్ వెబ్‌సైట్‌లో ఈ-కేవైసీ ఎంపికను ఎంచుకుని ఆధార్ నంబర్ నమోదు చేయాలి. ఆధార్‌కు అనుసంధానమైన మొబైల్ నంబర్‌కు వచ్చే ఓటీపీతో ప్రక్రియను పూర్తి చేయాలి.

వేలిముద్రల ద్వారా: సమీపంలోని కామన్ సర్వీస్ సెంటర్ (జూజ) లేదా అందుబాటులో ఉన్న అధీకృత సేవా కేంద్రాన్ని సందర్శించి బయోమెట్రిక్ ధ్రువీకరణ చేయించుకోవచ్చు.

ఫేసియల్ రికగ్నిషన్ ద్వారా: పీఎం కిసాన్ మొబైల్ యాప్, ఆధార్ ఫేస్ ఆర్‌డీ యాప్‌లను అధికారికంగా డౌన్‌లోడ్ చేసుకుని, వాటిలోని సూచనల ప్రకారం ఫేసియల్ రికగ్నిషన్ ధ్రువీకరణ పూర్తి చేయవచ్చు.

ఇవి చెక్ చేసుకోండి

ఈ-కేవైసీ పూర్తయినప్పటికీ ఇతర వివరాల్లో లోపాలుంటే చెల్లింపు నిలిచిపోయే అవకాశం ఉంది. అందువల్ల రైతులు ఈ అంశాలపై దృష్టి పెట్టాలి. బ్యాంకు ఖాతాకు ఆధార్ అనుసంధానం, ఆధార్ ఆధారిత చెల్లింపులకు అవసరమైన బ్యాంకు సీడింగ్ సక్రమంగా ఉన్నాయో లేదో చూడాలి. భూమి రికార్డులు, రైతు నమోదు వివరాల్లో తప్పులు ఉన్నాయేమో తనిఖీ చేయాలి. ఒకే కుటుంబంలో అనర్హంగా ఒకరి కంటే ఎక్కువ మంది ప్రయోజనం పొందుతున్నట్లు అనుమానాలున్న కేసుల్లో భౌతిక ధ్రువీకరణ పూర్తయ్యే వరకు సాయం నిలిపివేసే అవకాశం ఉంది. ఆదాయపు పన్ను చెల్లింపుదారులు, పథకం నిబంధనల ప్రకారం అనర్హులైన కొన్ని వర్గాలకు ఈ సాయం వర్తించదు.

రిటైరైనా వదలరు..దివ్యాంగులైనా కనికరించరు!

గ్లోబల్ వార్త – అనంతపురం ఎడ్యుకేషన్: ఎన్నికల విధుల కేటాయింపులో అధికారుల తీరు ఉపాధ్యాయుల్లో తీవ్ర చర్చకు దారితీస్తోంది. ఉద్యోగ విరమణ చేసినవారు, దివ్యాంగులు, రిటైర్మెంట్‌కు దగ్గరలో ఉన్నవారికీ జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల విధులు కేటాయించడంతో ఉపాధ్యాయులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు కొన్ని పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపా ధ్యాయులందరికీ డ్యూటీలు వేయడంతో శిక్షణ రోజుల్లో పాఠ శాలలను ఎలా నిర్వహించాలనే ప్రశ్న తలెత్తుతోంది. జిల్లా వ్యాప్తంగా ఎన్నికల విధుల జాబితాలను పరిశీలించిన ఉపా ధ్యా యులు, హెచ్ఎంలు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు.

ఉద్యోగ విరమణ చేసినా.. విధులా?

అనంతపురంలోని అబ్దుల్ కలాం ఆజాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఉర్దూ ఉన్నత పాఠశాల హెచ్ఎంగా పనిచేసిన అనంతరాజు శ్రీదేవి సెప్టెంబరు 30న ఉద్యోగ విరమణ చేశా రు. అయినప్పటికీ ఆమెకు ఈ నెల 26, 29 తేదీల్లో అనం తపురం జేఎన్‌టీయూలో నిర్వహించే శిక్షణకు హాజరు కావా లంటూ ఉత్తర్వులు జారీ చేశారు. ఉద్యోగ విరమణ చేసిన వారికి సైతం ఎన్నికల విధులు కేటాయించడం ఎలా జరిగిం దన్న ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి.

దివ్యాంగులకూ తప్పని డ్యూటీలు

అనంతపురం రూరల్ మండలం ఉప్పరపల్లి జెడ్పీహెచ్ఎస్‌లో తెలుగు పండిట్‌గా పనిచేస్తున్న నాగార్జునకు వంద శాతం దృష్టి వైకల్యం ఉంది. ఆలమూరు జెడ్పీహెచ్ఎస్ సోషల్ టీచర్ రమాదేవికి 90 శాతం వైకల్యం ఉండగా, రుద్రంపేట జెడ్పీహెచ్ఎస్ సోషల్ టీచర్ తిప్పయ్య కూడా దివ్యాంగుడే. కళ్యాణదుర్గం మండలం తిమ్మసముద్రం ఎంపీయూపీ పాఠశాలలో హిందీ స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న టి.సమీవుల్లాఖాన్‌కు 55 శాతం శారీరక వైకల్యం ఉంది. వీరందరికీ ఎన్నికల విధులు కేటాయించారు. గతంలో ఎప్పుడూ ఎన్నికల విధులు కేటాయించని దివ్యాంగ టీచర్లకూ ఈసారి కేటాయించడం విశేషం. అనంతపురం నగరంలోని శారదా నగరపాలక ఉన్నత పాఠశాలలోనూ దివ్యాంగ ఉపాధ్యాయులకు విధులు కేటాయించినట్లు తెలిసింది.

అందరికీ డ్యూటీలేస్తే బడులు నడిచేదెలా?

అనంతపురం నగరంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల నంబర్--1లో ఉపాధ్యాయులందరికీ ఎన్నికల విధుల ఉత్తర్వులు అందాయి. అనంతపురం రూరల్ మండలం సిండికేట్‌నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోనూ ఇదే పరిస్థితి నెలకొంది. ఒకే పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులందరినీ ఎన్నికల విధులకు కేటాయిస్తే, శిక్షణ జరిగే రోజుల్లో విద్యార్థులకు బోధన ఎలా కొనసాగించాలనే ఆందోళన హెచ్ఎంలను వేధిస్తోంది. పాఠశాలల నిర్వహణకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాల్సిన అవసరం ఉందని ఉపాధ్యాయులు అభిప్రాయపడుతున్నారు.

మినహాయింపులపై స్పష్టత ఏదీ?

ప్రత్యేక పరిస్థితులు ఉన్న ఉద్యోగులు, దివ్యాంగులకు ఎన్నికల విధుల నుంచి మినహాయింపు ఉంటుందని అధికారులు ప్రకటించినట్లు ఉపాధ్యాయులు చెబుతున్నారు. అయితే, విడుదలైన జాబితాల్లో దివ్యాంగులు, ఉద్యోగ విరమణ చేసినవారు, ఏడాదిలోపు పదవీ విరమణ చేయనున్నవారి పేర్లు ఉండటంపై అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. ప్రిసైడింగ్ ఆఫీసర్లు (పీఓలు), అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్లు (ఏపీఓలు), ఇతర పోలింగ్ ఆఫీసర్లుగా (ఓపీఓలు) విద్యాశాఖతో పాటు ఇతర శాఖల ఉద్యోగులను నియమించినప్పటికీ, ఎక్కువగా హెచ్ఎంలు, ఉపాధ్యాయులకే బాధ్యతలు కేటాయించారు. శనివారం సాయంత్రం విడుదలైన జాబితాలను పరిశీలించిన ఉపాధ్యాయులు ఖంగుతిన్నారు.



ఏకగ్రీవంగా ఎన్నికైన మున్సిపల్ చైర్‌పర్సన్, వార్డు కౌన్సిలర్లకు డిక్లరేషన్ పత్రాల అందజేత!

గ్లోబల్ వార్త – కమలాపురం

కమలాపురం నగర పంచాయతీ కార్యాలయంలో నగర పంచాయతీ ఎన్నికల్లో లిఏకగ్రీవంగా ఎన్నికైన మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి గొంగల్ రెడ్డి స్వప్న దివాకర్ రెడ్డి గారు మరియు వార్డు కౌన్సిలర్ సభ్యులుల తమ ఎన్నికకు సంబంధించిన డిక్లరేషన్ పత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులకు హృదయపూర్వక అభినందనలు, శు భాకాంక్షలు. ప్రజల నమ్మకాన్ని నిలబెడుతూ, ప్రతి వార్డు అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేసి కమలాపురం నగర పంచాయతీని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షిస్తున్నాము. ప్రజల విశ్వాసమే బలం... ప్రజాసేవే లక్ష్యం... కమలాపురం అభివృద్ధే ధ్యేయం



గ్లోబల్ వార్త – బద్వేల్ : బద్వేల్ మున్సిపల్ చైర్మన్‌గా ఆర్ఒ చేతుల మీదుగా డిక్లరేషన్ తీసుకుం టున్న డాక్టర్ సోమేసుల దివ్య తేజ.. పక్కన టిడిపి ఇన్చార్జ్ సూర్యనారాయణ రెడ్డి, కమలా పురం ఎమ్మెల్యే పుత్త నరసింహారెడ్డి



గ్లోబల్ వార్త : 9వ వార్డు కూటమి అభ్యర్థి (బిజెపి) రమాదేవి ఏకగ్రీవంగా ఎన్నికైనవేళ డిక్లరేషన్ అందజేస్తున్న ఎన్నికల అధికారి




మైదుకూరు మునిసిపల్ చైర్మన్ దనపాల జగన్ ఏకగ్రీవ ఎన్నిక

కడప జిల్లాలో సంచలనం.. 9లో 6 కూటమి కైవసం...

గ్లోబల్ వార్త – మైదుకూరు : కడప జిల్లాలో మొత్తం 7 మున్సిపాలిటీలు, ఒక నగరపంచాయతీ, ఒక కార్పొరేషన్ ఎన్నికల్లో.. ఏకంగా ఆరు ఛైర్మన్లను కూటమి కైవసం చేసుకుంది. ఇందులో ఎర్రగుంట్ల – గొర్ల మధులత, ప్రొద్దటూరు – నంద్యాల రాఘవరెడ్డి, మైదుకూరు– ధనపాల జగన్ మోహన్ రాజు, బద్వేల్ – సోమశిల దివ్యతేజ, కమలాపురం – గొంగలిరెడ్డి స్వప్న, రాజంపేట – దొంతం గాయత్రి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇక జమ్మలమడుగు, పులివెందుల, కడపలో మాత్రమే ఎన్నికలు జరగనున్నాయి.

వివాదాస్పదంగా గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ వ్యవహార శైలి



గ్లోబల్ వార్త – అనంతపురం:

కళ్యాణదుర్గ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ వ్యవహార శైలి వివాదాస్పదంగా మారింది. బాడీ మసాజ్ చేయడంతో పాటు తన వ్యక్తిగత పనులకు, ఇంటి పనులకు సిబ్బందిని పురమాయిస్తుండటం, మాట వినకపోతే వేధింపులకు గురిచేస్తుండటం కలకలం రేపుతోంది. ప్రిన్సిపాల్ బాడీ మసాజ్ చేయించుకుంటున్న దృశ్యం సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. బాధితుడు రాసిన లేఖలోని సారాంశం ఇలా ఉంది. కళ్యాణదుర్గంలోని గిరిజన సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్‌గా ఎం.ప్రవీణ్‌కుమార్ ఆరు నెలల కిందట బాధ్యతలు స్వీకరించారు. కృష్ణా జిల్లా నుంచి వచ్చిన ఆయన ఇక్కడ ఒంటరిగా ఉంటున్నారు. అయితే ఈయన సిబ్బందితో అనుచితంగా ప్రవర్తిస్తున్నారని, వేధిం పులకు గురి చేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తు తున్నాయి. బీఎస్సీ, బీఈడీ చేసిన దళవాయి మృత్యుంజయ అవుట్‌సోర్సింగ్ కింద అసిస్టెంట్ కుక్‌గా పనిచేస్తున్నారు. విద్యార్థులకు వడ్డిస్తున్న భోజనం నాణ్యతగా లేదంటూ మృత్యుంజయను మందలించి.. తన వ్యక్తిగత గదికి పిలిపించుకుని సపర్యలకు వినియోగించుకుంటున్నారు. రోజూ రాత్రి 8 నుంచి 10.30 గంటల వరకు బాడీ మసా జ్ మెషిన్ ద్వారా మసాజ్ చేయించుకుంటున్నారు. అంతటితో ఆగక ఆయన బట్టలు, లోదుస్తులను కూడా శుభ్రం చేయించుకుంటున్నారు. ఆ పనులు చేయడానికి నిరాకరిస్తే మృత్యుంజయను గేటు బయటే పెట్టి పనిష్మెంట్ ఇస్తున్నారు. విధిలేని పరిస్థితుల్లో అయిష్టంగా పనులు చేయాల్సి వస్తోందని అసిస్టెంట్ కుక్ చెబుతున్నాడు. తన భార్యకు ఆరోగ్యం బాగలేదని, ఇంటికెళ్తానని చెప్తే పంపకుండా వేధిస్తున్నాడని తెలిపాడు. ప్రిన్సిపాల్ తీరుతో విసిగిపోయిన అసిస్టెంట్ కుక్ ఈ నెల 22వ తేదీన తన బాధనంతా ఓ లేఖలో రాసి ఎస్టీ కమిషన్ సభ్యుడు వెంకటప్ప, స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోయారు. ప్రిన్సిపాల్ వేధింపులు తాళలేక ఓ మహిళా సిబ్బంది తన ఉద్యోగానికి రాజీనామా చేసి వెళ్లిపోయిందని, పాఠశాలలో తనకు అనుకూలంగా లేని ఉపాధ్యాయులకు ఏదో ఒక సాకుతో మెమోలు ఇచ్చి వారి నుంచి బలవంతంగా డబ్బు వసూలు చేస్తూ వేధిస్తున్నాడని లేఖలో ఆరోపించాడు. ఈ క్రమంలోనే ప్రిన్సిపాల్‌కు బాడీ మసాజ్ చేస్తున్న వీడియో ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఈ ఘటనకు సంబంధించి గిరిజ సంక్షేమ శాఖ అధికారులు విచారణ సైతం చేపట్టారు.

పెచ్చరిల్లుతున్న ఎన్నికల మాఫియా.. ఎంపీ గురుమూర్తి ట్వీట్



ఏపీలో ఎన్నికల మాఫియా పెచ్చరిల్లటంపై వైఎస్సార్‌సీపీ ఎంపీ గురుమూర్తి ఆగ్రహం వ్యక్తం చేశారు. భారీగా డబ్బుల దందా జరుగుతోందని.. మీడియా సంస్థలను ట్యాగ్ చేస్తూ గురుమూర్తి ట్వీట్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజాస్వామ్యాన్ని డబ్బుతో కొనుగోలు చేస్తున్నారని ఏకగ్రీవంగా గెలిపించేందుకు ఒక్కో టీడీపీ అభ్యర్థి నుంచి రూ.40 లక్షల నుంచి రూ.50 లక్షల వరకు వసూలు చేస్తున్నారంటూ ట్వీట్ చేశారు. టీడీపీ నేతలు, పోలీసులు, ఎన్నికల అధికారుల కుమ్మక్కుతో ఈ భారీ ఎన్నికల దందా నడుస్తోంది. ప్రత్యర్థి అభ్యర్థులను పోటీ నుంచి తప్పించి టీడీపీ అభ్యర్థులకు ఏకగ్రీవ విజయాలు కట్టబెట్టడమే లక్ష్యంగా పనిచేస్తున్నారు. వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు నామినేషన్లు వేయకుండా అడ్డుకోవడం ఈ దందాలో మొదటి అంకం. నామినేషన్లు వేసేందుకు వచ్చిన అభ్యర్థులను బెదిరించడం, భౌతిక దాడులకు పాల్పడుతున్నారు" అంటూ గురుమూర్తి మండిపడ్డారు. "రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల్లోనే నామినేషన్ పత్రాలను చించివేసినా పోలీసులు ప్రేక్షకపాత్ర పోషించారు. నామినేషన్ల పరిశీలనలో చిన్నచిన్న సాంకేతిక కారణాలు చూపి ప్రతిపక్ష అభ్యర్థుల పత్రాలను తిరస్కరిస్తున్నారు. నామినేషన్లను అడ్డుకోవడం నుంచి స్క్రూటినీలో తిరస్కరించడం వరకు పక్కా ప్రణాళికతో చేస్తున్నారు. ఏకగ్రీవ విజయాల కోసం వసూలు చేసిన డబ్బును సహకరించిన పోలీసులు, ఎన్నికల అధికారులకు పంచుతున్నారు. .ప్రజాస్వామ్యబద్ధంగా జరగాల్సిన ఎన్నికలను చంద్రబాబు ప్రభుత్వంలో డబ్బులు సంపాదించే వ్యాపారంగా మార్చేశారు. ఎన్నికలను నిష్పక్షపాతంగా నిర్వహించాల్సిన వ్యవస్థలే అక్రమాలకు సహకరిస్తున్నాయి. ఎన్నికల హింస, నామినేషన్ల అక్రమాలు, డబ్బుల వసూళ్ల ఆరోపణలపై చంద్రబాబు సమాధానం చెప్పాలి. ఒక్కో అభ్యర్థి నుంచి రూ.40 లక్షల నుంచి రూ.50 లక్షల వరకు వసూలు చేస్తుండటంపై సమగ్ర విచారణ జరపాలి. డబ్బు ఎక్కడి నుంచి వచ్చింది? ఎవరికి చేరింది? ఏ అధికారుల పాత్ర ఉంది? అన్న అంశాలపై స్వతంత్ర దర్యాప్తు జరగాలి. వివాదాస్పద నామినేషన్లు, స్క్రూటినీ ప్రక్రియ, పోలీసుల పాత్రపై రాష్ట్ర ఎన్నికల సంఘం తక్షణమే విచారణకు ఆదేశించాలి" అని ఎంపీ గురుమూర్తి డిమాండ్ చేశారు.

సూక్ష్మ పరిశీలకులు ఎన్నికల విధులను బాధ్యతగా నిర్వహించాలి..!

శిక్షణా కార్యక్రమంలో సాధారణ పరిశీలకులు గణేష్ కుమార్ సూచనలు



గ్లోబల్ వార్త – వైఎస్సార్ కడప జిల్లా : స్థానిక సంస్థల ఎన్నికలు--2026లో సూక్ష్మ పరిశీలకులు తమకు కేటాయించిన విధులను బాధ్యతాయుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని సాధారణ పరిశీలకులు జి. గణేష్ కుమార్ సూచించారు. ఆదివారం కడప నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాల (మెయిన్)లో నిర్వహించిన సూక్ష్మ పరిశీలకుల శిక్షణా కార్యక్రమాన్ని ఆయన పరిశీలించి ఎన్నికల విధులపై పలు సూచనలు చేశారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలను కచ్చితంగా పాటిస్తూ, ఎన్నికల ప్రక్రియలో జరిగే ప్రతి అంశాన్ని నిశితంగా పరిశీలించాలని తెలిపారు. విధుల నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని, ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, ప్రశాంతంగా జరిగేలా సూక్ష్మ పరిశీలకులు తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల విధులకు సంబంధించి ఏవైనా సందేహాలు ఉంటే శిక్షణలో నివృత్తి చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సూక్ష్మ పరిశీలకుల సమన్వయ అధికారి, జిల్లా ఉపాధి అధికారి సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు కష్టాలు తీరుస్తా-పట్టణ అభివృద్ధే లక్ష్యం

ఇంటింటా ప్రచారంలో వైఎస్ ప్రమీలమ్మ

గ్లోబల్ వార్త – పులివెందుల

పులివెందుల మున్సిపాలిటీ అభివృద్ధే లక్ష్యంగా, ప్రజల కష్టాలు తీర్చే విధంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని వైఎస్సార్‌సీపీ మున్సిపల్ చైర్‌పర్సన్ అభ్యర్థి వైయస్ ప్రమీలమ్మ పేర్కొన్నారు . ఈ సందర్భంగా పులివెందుల పట్టణ పరిధిలోని ఐదవ వార్డ్ బయమ్మ తోట క్రిస్టియన్ లైన్ తదితర ప్రాంతాలలో వైయస్ ప్రమీలమ్మ, వైయస్ శిల్పా లు మరియు వైఎస్ఆర్సిపి మహిళలతో కలిసి విస్తృత ప్రచారం నిర్వహించగా, ప్రతి ఇంట వైఎస్ ప్రమీలమ్మకు వార్డు ప్రజలు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా వైఎస్ పరిమిలమ్మ వార్డు ప్రజలతోముఖాముఖిగా మాట్లాడుతూ మున్సిపాలిటీలో ప్రజలుఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తానని, హామీ తెలియజేస్తూ, పట్టణ సమగ్ర అభివృద్ధి సాధించడం,వార్డు పరిధిలోని ప్రతి ఇంటికీ నిరంతర స్వచ్ఛమైనమంచినీటిసరఫరా,డ్రైనేజీలఆధునీకరణ, వీధిలైట్ల సమస్యలు వంటి కార్యక్రమాలు చేపట్టడం,తమ ప్రథమ ప్రాధాన్యత అని ప్రజలకు స్పష్టమైన హామీ తెలియజేస్తూ మున్సిపాలిటీ ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని పేర్కొన్నారు.





శ్రుతిమించుతున్న వైసీపీ దౌర్జన్యాలు, అరాచకాలు

ఎస్ఈసీకి కూటమి నేతల బృందం విజ్ఞప్తి

గ్లోబల్ వార్త - అమరావతి

రాష్ట్రంలో స్థానిక ఎన్నికలను అడ్డుకునేందుకు వైసీపీ చేస్తున్న కుట్రలపై రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠాకు కూటమి పార్టీ నేతల ప్రతినిధి బృందం శనివారం ఫిర్యాదు చేసింది. ప్రకాశం, రాయలసీమ, పల్నాడు ప్రాంతాల్లో వైసీపీ శ్రేణులు సాగించిన దాడులు, విధ్వంసాలు, ఎన్నికల నిబంధనల ఉల్లంఘనలపై టీడీపీ ఎమ్మెల్సీ వర్ల రామయ్య, జనసేన నేత చిల్లపల్లి శ్రీనివాసరావు, బీజేపీ నేత పాతూరి నాగ భూషణం, మాజీ ఎమ్మెల్సీ పర్చూరి అశోక్ బాబు, నీలాయపాలెం విజయ్ కుమార్, తదితరులతో కూడిన బృందం ఎన్నికల కమిషనర్‌కు లిఖితపూర్వక ఫిర్యాదును అందజేసింది.

వైసీపీ విధ్వంసానికి సంబంధించిన వీడియో ఆధారాలతో కూడిన పెన్ డ్రైవ్‌ను ఎన్నికల కమిషనర్‌కు సమర్పించారు. ఈ సందర్భంగా వర్ల రామయ్య మీడియాతో మాట్లాడారు. 'నేర పూరిత మనస్తత్వంతో వ్యవహరిస్తున్న వైసీపీకి రాజకీయ పార్టీగా కొనసాగే అర్హత లేదు. కేంద్ర ఎన్నికల సంఘానికి లేఖ రాసి ఆ పార్టీ గుర్తింపును రద్దు చేయాలని విజ్ఞప్తి చేశాం' అని తెలిపారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ పర్చూరి అశోక్ బాబు మాట్లాడుతూ ఎన్నికల్లో పోటీ చేసి గెలవలేమని నిర్ణయించుకున్న వైసీపీ నేతలు ప్లాన్ ప్రకారమే గొడవలు చేస్తున్నారని అన్నారు.

బియ్యం అక్రమాలపై సీఐడీ దాడులు

16 మంది మిల్లర్ల అరెస్ట్

గ్లోబల్ వార్త - హైదరాబాద్

తెలంగాణలో ప్రభుత్వ ధాన్యం, బియ్యం నిల్వలకు సంబంధించి అక్రమాలకు పాల్పడిన రైస్ మిల్లర్లపై సీఐడీ అధికారులు చర్యలు చేపట్టారు. ప్రభుత్వానికి చెందాల్సిన ధాన్యాన్ని పక్కదారి పట్టించి, బియ్యం సరఫరాలో అక్రమాలకు పాల్పడినట్లు వచ్చిన ఫిర్యాదులపై కేసులు నమోదు చేశారు. నిజామాబాద్, నల్గొండ, కరీంనగర్, రంగారెడ్డి, హైదరాబాద్ సహా పలు ప్రాంతాల్లోని మిల్లర్ల వ్యవహారాలపై దర్యాప్తు చేపట్టినట్లు సమాచారం. ఈ క్రమంలో పలువురు రైస్ మిల్లర్లను అదుపులోకి తీసుకోగా, మొత్తం 16 మందిని అరెస్ట్ చేసినట్లు తెలుస్తోంది. ప్రభుత్వానికి అప్పగించాల్సిన వేల టన్నుల ధాన్యాన్ని పక్కదారి పట్టించడంతో పాటు, లబ్ధిదారులకు సరఫరా చేయాల్సిన సన్న బియ్యం స్థానంలో దొడ్డు బియ్యం అందించినట్లు ఆరోపణలు ఉన్నాయి. కరీంనగర్, ములుగు, మెదక్ జిల్లాల్లోని మిల్లర్లపైనా సీఐడీ కేసులు నమోదు చేసినట్లు సమాచారం.

రైస్ మిల్లర్ల అక్రమాలపై పౌరసరఫరాల శాఖ అధికారులు విచారణ జరిపి సంబంధిత వివరాలను సీఐడీకి అందించినట్లు తెలుస్తోంది. ఈ నివేదిక ఆధారంగా ప్రభుత్వ ధాన్యం నిల్వలు, మిల్లింగ్ వివరాలు, బియ్యం సరఫరా రికార్డులను అధికారులు పరిశీలిస్తున్నారు. మిల్లర్ల అక్రమాల కారణంగా ప్రభుత్వానికి సుమారు రూ.96 కోట్ల మేర నష్టం వాటిల్లినట్లు అంచనా వేస్తున్నారు. ప్రభుత్వానికి అప్పగించాల్సిన బియ్యాన్ని ఇతర మార్గాల్లో విక్రయించారా? ధాన్యం నిల్వలు, సరఫరా లెక్కల్లో అవకతవకలు ఎలా జరిగాయి? ఈ వ్యవహారంలో మరెవరైనా భాగస్వాములుగా ఉన్నారా? అనే కోణాల్లో దర్యాప్తు కొనసాగుతోంది. అక్రమాలకు పాల్పడిన వారిని గుర్తించి, ప్రభుత్వానికి జరిగిన నష్టాన్ని రికవరీ చేసేందుకు సంబంధిత శాఖలు చర్యలు తీసుకునే అవకాశం ఉంది. అయితే, నష్టం అంచనా, నిందితులపై ఆరోపణలకు సంబంధించిన పూర్తి వివరాలు అధికారిక దర్యాప్తులో తేలాల్సి ఉంది.



ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్

ఆపరేషన్ సిందూర్‌లో భారత వైమానిక దళం (ఐఏఎఫ్) నిర్వహించిన దాడులు తమ సత్తాను చాటాయని భారత వైమానిక దళాధిపతి (ఐఏఎఫ్) ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్ అన్నారు. శత్రువులు ఐఏఎఫ్ నుంచి తప్పించుకోలేరని ఆ ఆపరేషన్ నిరూపించిందని పాకిస్థాన్‌ను హెచ్చరిస్తూ ఆయన పేర్కొన్నారు. ఆదివారం ఓ వార్తా సంస్థతో ఆయన మాట్లాడారు. ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా సుమారు 1,200 కిలోమీటర్ల వెడల్పు, 200 కిలోమీటర్ల పరిధిలో లక్ష్యాలపై దాడులు నిర్వహించామని వెల్లడించారు. ఆ విజయాన్ని చూసి ప్రస్తుత సామర్థ్యాలతోనే ఆగిపోరాదని ఆయన స్పష్టం చేశారు. భవిష్యత్తులో మరింత పటిష్టంగా వైమానిక దళ సామర్థ్యాలను పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రత్యర్థి వ్యూహాలు మారుతున్న కొద్దీ వేగంగా స్పందించేందుకు, వివిధ ప్రత్యామ్నాయాలను అందుబాటులో ఉంచుకోవడం అత్యంత కీలకమని పేర్కొన్నారు. ఒకే ఆయుధం లేదా వ్యవస్థపై ఆధారపడకుండా అనేక రకాల సామర్థ్యాలను వినియోగించగలిగే దళం పరిస్థితులకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకోగలదని చెప్పారు. ఇదే విధానం ద్వారా ఉద్రిక్తతలు మరింత పెరగకుండా నియంత్రించ గలిగామని తెలిపారు. నిరుడు మేలో పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. ఇందులో భాగంగా పాకిస్థాన్‌లోని ఉగ్రవాద మౌలిక సదుపాయాలతో పాటు పాక్ ఆక్రమిత ప్రాంతాల్లోని లక్ష్యాలపై కచ్చితమైన దాడులు నిర్వహించింది. ఆపరేషన్ సిందూర్‌తో తాము ఎంచుకున్న వ్యూహం సరైనదేనని నిరూపించామని ఏపీ సింగ్ పేర్కొన్నారు. భవిష్యత్తు లోనూ ఇదే దిశగా ముందుకు సాగుతామని, దేశం మరోసారి బాధ్యత అప్పగిస్తే మరింత వేగంగా, కచ్చితత్వంతో వైమానిక దళాన్ని సిద్ధం చేస్తామని తెలిపారు. స్వదేశీ పరిజ్ఞానంతో అభివృద్ధి చేసిన కొన్ని ఆయుధ వ్యవస్థలు ఆ ఆపరేషన్‌లో అసాధారణ పనితీరు కనబరిచాయని ఆయన వెల్లడించారు. శత్రు భూభాగంలో లోతుగా ఉన్న లక్ష్యాలపై తీవ్ర ప్రభావం చూపేలా దాడులు నిర్వహించామని చెప్పారు. ఆపరేషన్ మొత్తం సమయంలో పౌర ఆస్తులకు, ప్రాణాలకు నష్టం కలగకుండా చూశామన్నారు. ఆ ఆపరేషన్ విజయానికి ఏ ఒక్క ఆయుధం లేదా యుద్ధ విమానం మాత్రమే కారణం కాదని వైమానిక దళాధిపతి వివరించారు. కచ్చిత మైన నిఘా సమాచారం, నెట్‌వర్క్ ఆధారిత ఆపరేషన్లు, శత్రు పరిధికి వెలుపలి నుంచే ప్రయోగించగల ఆయుధాలు, కచ్చితత్వంతో కూడిన అటాకింగ్ వ్యవస్థ లు, ఎలక్ట్రానిక్ వార్‌ఫేర్ వంటి వాటితో ఆశించిన ఫలితాలు సాధ్యమయ్యాయని తెలిపారు.

పార్కులో మినీ లైబ్రరీ

గ్లోబల్ వార్త - అహమ్మదాబాద్

పార్కుకు వెళ్లినా ఫోన్ వదిలిపెట్టని వారు కనిపిస్తూనే ఉంటారు. అయితే అహ్మదాబాద్‌లోని పరిమళ్ పార్కులో అడుగుపెడితే మాత్రం... పుస్తకాలు చదువుతున్నవారు కనిపిస్తారు. దానికి కారణం... ఇద్దరు యువకుల ఆలోచన.

హీత్ దోషి, ఓం ఠక్కర్... ఇద్దరు మిత్రులు. పార్కుల్లో మినీ లైబ్రరీలు ఏర్పాటు చేయడం ద్వారా సందర్శకులకు పుస్తక పఠనంపై మక్కువ పెరిగేలా చేస్తున్నారు. ఈ లైబ్రరీలకు మెంబర్‌షిప్ కార్డులుండవు. పుస్తకాల బాక్స్‌ను పర్యవేక్షించేవారు ఉండరు. ఎవరైనా నచ్చిన పుస్తకాన్ని తీసుకుని చదువుకోవచ్చు. ఒకవేళ ఆ పుస్తకాన్ని ఇంటికి తీసుకెళ్లాలంటే మరో పుస్తకాన్ని ఆ బాక్స్‌లో పెట్టాల్సి ఉంటుంది. ఈ ఉచిత పార్క్ లైబ్రరీలు అందరి మన్ననలు అందుకుంటున్నాయి. "పార్కుల్లో కుటుంబంతో గడపడం, ప్రశాంతంగా కూర్చోవడం, విశ్రాంతి తీసుకోవడం చేస్తుంటారు. అందుకే చదవడం అనే అలవాటు ఈ వాతావరణానికి చక్కగా సరిపోతుందని మేము భావించాం" అంటారు హీత్.

ఆలోచన వెనక...

అహ్మదాబాద్‌లోని పరిమళ్ గార్డెన్‌లో సాయంకాలం వాకింగ్ కోసం వస్తారు. పిల్లలు ఆడుకోవడానికి వస్తుంటారు. వృద్ధులు బెంచీలపై కూర్చుని సేదతీరుతుంటారు. అలాంటి పార్కులో ఒక చోట చిన్న పుస్తకాల బాక్స్ అందరి దృష్టిని ఆకర్షిస్తుంది. ఆ బాక్స్ దగ్గర ఒక చిన్నారి కామిక్ పుస్తకాన్ని తీసుకోవడానికి ఆగుతాడు. ఒక వృద్ధుడు నవల తీసుకుని తిరగేస్తుంటాడు. ఇదంతా మినీ లైబ్రరీలు తెచ్చిన మార్పు. హీత్ దోషి, ఓం ఠక్కర్‌లకు కాలేజీలో చదువుతున్నప్పుడే ఈ ఆలోచన వచ్చింది. వాళ్లిద్దరూ 2023లో అహ్మదాబాద్‌లో 'యువర్ రీడింగ్ సర్కిల్'ను ప్రారంభించారు. పుస్తకాలు ఇష్టపడేవారికి ఒక వేదికను కల్పించడమే దీని లక్ష్యం. ఆ సమయంలో వారికి పెద్దగా ప్రణాళికలేమీ లేవు. తమ చుట్టూ పఠన సంస్కృతిని పెంపొందించాలనేదే వారి లక్ష్యం. ఒకసారి కేరళలోని పెరుంకుళం గ్రామం గురించి సోషల్ మీడియా రీల్ ఒకటి వారి కంట పడింది. అక్కడ ప్రతీ కిలోమీటర్‌కు ఒక లైబ్రరీ ఉందనేది దాని సారాంశం. "ఆ ఆలోచన చాలా కాలం మా మనసుల్లో నిలిచిపోయింది. అహ్మదాబాద్‌లో ఎందుకు ప్రయత్నించకూడదని అనుకున్నాం. పబ్లిక్ పార్కుల్లో ఉచిత మినీ లైబ్రరీలను ఏర్పాటు చేశాం" అన్నారు హీత్.



ఖఖండేళ్ల క్రితం పరిమళ్ గార్డెన్‌లో ఒక లైబ్రరీతో మొదలైన వారి ప్రయాణం... ఇప్పుడు అహ్మదాబాద్, వడోదర నగరాలతో కలిపి 13 లైబ్రరీలకు చేరుకుంది. మరో మూడు త్వరలో ప్రారంభం కానున్నాయి. ఈ కార్యక్రమాన్ని మరింత విస్తరించేందుకు వారు 'విరక్త్ ఫౌండేషన్' పేరుతో ఒక స్వచ్ఛంద సంస్థను కూడా నమోదు చేశారు. క్రమక్రమంగా ఈ లైబ్రరీలు కేవలం పుస్తకాలు తీసుకునే ప్రదేశాలుగానే కాకుండా, కలిసి చదవడానికి, పుస్తకాల గురించి మాట్లాడుకోవడానికి ఉపయోగపడే వేదికలుగా మారుతున్నాయి.

భోగాపురం నుంచి ఢిల్లీకి ఆకాశ ఎయిర్‌లైన్స్ సేవలు ప్రారంభం

గ్లోబల్ వార్త - విజయనగరం: విజయనగరం జిల్లాలోని భోగాపురం నుంచి దేశ రాజధాని ఢిల్లీకి ఆకాశ ఎయిర్‌లైన్స్ విమాన సర్వీసులు ప్రారంభమయ్యాయి. మూడేళ్ల విరామం తర్వాత ఈ సేవలు అందుబాటులోకి రావడంతో విమాన ప్రయాణికుల్లో ఆసక్తి నెలకొంది. ఢిల్లీకి వెళ్లే ప్రయాణికులతో తొలి విమానం బయల్దేరింది. ఈ సర్వీసుల ప్రారంభంతో భోగాపురం నుంచి ఢిల్లీకి ప్రయాణించాలనుకునే వారికి విమానయాన సౌకర్యం అందుబాటులోకి వచ్చింది. రాజధానికి వెళ్లే వ్యాపారవేత్తలు, ఉద్యోగులు, విద్యార్థులు, ఇతర ప్రయాణికులకు ఈ విమాన సేవలు ఉపయోగకరంగా మారనున్నాయి. విమాన ప్రయాణం ద్వారా సమయం ఆదా చేసుకోవడంతో పాటు ప్రయాణాన్ని మరింత సౌకర్యవంతంగా పూర్తి చేసుకునే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా వివిధ పనుల నిమిత్తం తరచూ ఢిల్లీకి వెళ్లేవారికి ఈ సర్వీసులు ప్రాధాన్యం సంతరించుకోనున్నాయి. ఆకాశ ఎయిర్‌లైన్స్ విమాన సర్వీసుల ప్రారంభంతో భోగాపురం నుంచి విమాన ప్రయాణాలకు మరింత ప్రాధాన్యం ఏర్పడనుంది. ఢిల్లీ వంటి ప్రధాన నగరానికి నేరుగా విమాన సదుపాయం అందుబాటులో ఉండటం వల్ల ప్రయాణికులు తమ అవసరాలకు అనుగుణంగా ప్రయాణాలను ప్రణాళిక చేసుకోవచ్చు. వ్యాపార సమావేశాలు, ప్రభుత్వ కార్యాలయాల్లో పనులు, విద్యా సంబంధిత అవసరాలు, వ్యక్తిగత పర్యటనల కోసం ఢిల్లీ వెళ్లేవారికి ఈ సేవలు తోడ్పడనున్నాయి. విమాన సర్వీసుల నిర్వహణ, ప్రయాణ సమయాలు, టికెట్ ధరలు, రాకపోకల షెడ్యూల్ వంటి వివరాలు ప్రయాణికులకు కీలకం కానున్నాయి. మూడేళ్ల విరామం తర్వాత విమాన సేవలు తిరిగి ప్రారంభం కావడంతో భోగాపురం నుంచి ఢిల్లీకి ప్రయాణించే వారి అవసరాలకు అనుగుణంగా ఈ సర్వీసులు ఎంతమేరకు ఉపయోగపడతాయన్నది ఆసక్తికరంగా మారింది.





అద్దె చెల్లించడానికి నకిలీ నోట్లు ముద్రించాడు..!

రూ.37 లక్షల స్వాధీనం

గ్లోబల్ వార్త - మహారాష్ట్ర

మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో ఓ కిరాయిదారుడు ఏకంగా రూ.37 లక్షల విలువైన నకిలీ నోట్లు ముద్రించాడు. రూ.500 నోట్ల రూపంలో వాటిని ముద్రించాడు. ఇంటి ఓనర్‌కు అద్దె చెల్లించడానికి వాటిని ప్రింట్ చేసినట్లు తెలుస్తోంది. ఇంటి ఓనర్ అనుకోకుండా ఒకరోజు ఆ గది తలుపు బద్దలుకొట్టి చూడగా నకిలీ కరెన్సీ ముద్రణ బండారం బయటపడింది. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. పుష్పక్ కృష్ణ భండార్కర్ అనే వ్యక్తి.. నాగ్‌పూర్‌లోని త్రిమూర్తి నగర్‌లో ఓ గదిలో అద్దెకు ఉండేవాడు. ఈ ఏడాది జనవరిలో అతని రెంటల్ అగ్రిమెంట్ ముగిసింది. అయినా కూడా అతను ఆ గది ని ఖాళీ చేయలేదు. అంతేకాకుండా అప్పటి నుంచి అద్దె కట్ట లేదు. దీంతో గది ఖాళీ చేయాలని పుష్పక్‌ను యజమాని రమేష్ అడగగా.. అతను కత్తితో బెదిరించాడు. తర్వాత గది వదిలి పోయాడు.

కొన్ని నెలలపాటు అతను రాకపోయేసరికి యజమాని ఈనెల 24న ఆ గది తలుపులు బద్దలుకొట్టి లోపలికి వెళ్లి చూడగా దిగ్భ్రాంతికి గురయ్యాడు. ఆ గదిలో ఒక బకెట్లో దాచి ఉంచిన నకిలీ నోట్ల కట్టలు, గదిలో చెల్లాచెదురుగా పడిఉన్న పేపర్ షీట్లు, ప్రింటర్ కనిపించాయి. దీంతో యజమాని వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చాడు. పోలీసులు అక్కడికి చేరుకుని నకిలీ కరెన్సీ నోట్లను స్వాధీనం చేసుకున్నారు. నోట్లను లెక్కించడానికి కౌంటింగ్ మెషీన్ కూడా తెప్పించారు. వాటిని లెక్కించగా మొత్తం రూ.37 లక్షలుగా తేలింది. అన్ని రూ.500 డినామినేషన్లలోనే ఉన్నాయి. నకిలీ కరెన్సీతో పాట ప్రింటర్, ఇతర మెటీరియల్స్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వాటి మొత్తం విలువ రూ.48 లక్షలని తెలిపారు. నిందితుడు పుష్పక్ ఇంకా పరారీలోనే ఉన్నాడని, అతడిని పట్టుకోవడానికి గాలింపు చర్యలు చేపట్టామని పోలీసులు తెలిపారు. అతను ముంబైలో ఉన్నట్లు అనుమానిస్తున్నారు. దీంతో ముంబైకి ఒక బృందాన్ని తరలించారు.



నీటి వృథాపై రూ.5 వేల జరిమానా

జీడబ్ల్యూఎంసీ కీలక నిర్ణయం

గ్లోబల్ వార్త - వరంగల్

ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో నీటి ఎద్దడి ఏర్పడుతున్న నేపథ్యంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కీలక నిర్ణయం తీసుకుంది. నీటి వృథాపై భారీగా జరిమానా విధిస్తూ ఆదేశాలు జారీ చేసింది. 'ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో నీటి ఎద్దడి ఏర్పడింది. తాగునీరు, సాగునీరు కోసం ప్రజలు ఇబ్బందులు పడాల్సివస్తోంది. ఈ నేపథ్యంలో రానున్న కాలంలో ఎల్‌నినో ప్రభావం మరింత తీవ్రతరం కాకముందే ముందుజాగ్రత్త చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఈ మేరకు జీడబ్ల్యూఎంసీ ఈ కీలక నిర్ణయం తీసుకుంది. నీటి వృథాపై రూ.5 వేల జరిమానా విధింపునకు నిర్ణయం తీసుకుంది. ఈ ఆంక్షలను వాటర్ ట్యాంకర్లకు కూడా వర్తింపు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర జలమండలి సూచనల మేరకు జీడబ్ల్యూఎంసీ ఈ నిర్ణయం తీసుకుంది' అని సంబంధిత అధికారులు వెల్లడించారు.

డిసెంబర్‌లోపు నిర్ణయం తీసుకుంటా

ఐపీఎల్‌లో ఆడటంపై ధోని బిగ్ హింట్!



భారత మాజీ కెప్టెన్, చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్కే) దిగ్గజ ఆటగాడు ఎంఎస్ ధోని.. తన ఐపీఎల్ భవిష్యత్తుపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. వచ్చే ఏడాది ఐపీఎల్‌లో ఆడతాడా? లేదా? అనే విషయంపై డిసెంబర్ లోపు నిర్ణయం తీసుకుంటానని సంకేతాలిచ్చాడు. దీంతో ఐపీఎల్ 2027లో మాహీ బరిలోకి దిగుతాడా? అన్న చర్చ మరోసారి మొదలైంది. బెంగళూరులో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ధోనికి తన క్రికెట్ భవిష్యత్తుపై ప్రశ్న ఎదురైంది.'ఫిట్‌నెస్ పరంగా నేను కొన్ని ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలి. డాక్టర్లు దానిపై తుది నివేదిక ఇవ్వాలి. ఆ తర్వాత డిసెంబర్‌లోపు నేను ఎంత ఫిట్‌గా ఉన్నానో చూసుకుని, మరో సీజన్ ఆడగలనా లేదా అనేది నిర్ణయించుకుంటా. నేను ఆడలేని పరిస్థితిలో ఉంటే.. ఈ పాతకాలపు వాహనం రోడ్డుపై సజావుగా నడిచేలా వైద్యులే అన్నీ సరిచేయాలి. మొత్తం ఒత్తిడి మీపైనే ఉంది' అంటూ ధోని నవ్వులు పూయించాడు.ధోనిపై సీఎస్కే ఆశలు!

ధోని వచ్చే సీజన్‌లో సీఎస్కే జెర్సీలో కనిపిస్తాడని చెన్నై సూపర్ కింగ్స్ యాజమాన్యం ఆశిస్తోంది. అయితే తుది నిర్ణయాన్ని మాత్రం అతడికే వదిలేసింది. సీఎస్కే సీఈవో కాశీ విశ్వనాథన్ సైతం ధోనీ భవిష్యత్తుపై స్పందించారు. 'ఈ ప్రశ్నను ధోనినే అడగాలి. చెన్నైకి వచ్చినప్పుడు తన నిర్ణయాన్ని మాకు తెలియజేస్తాడు. అతడు సీఎస్కే తరఫున కొనసాగించే అవకాశాలు ఉన్నాయని నాకు అనిపిస్తోంది. అతడు ఇప్పటికీ ఆటగాడే కదా!' అని పేర్కొన్నారు. ఐపీఎల్ 2026 సీజన్‌లో కాలి కండరాల సమస్యల కారణంగా ధోనీ జట్టుకు పూర్తిగా దూరమయ్యాడు. మరోవైపు చెన్నై సూపర్ కింగ్స్ కూడా ప్లేఆఫ్స్‌కు అర్హత సాధించలేకపోయింది. దీంతో జట్టు పునర్నిర్మాణంపై ఫ్రాంచైజీ దృష్టి సారించింది.

'ఫ్రెంచ్' ఫైనల్‌కు సింధు

ప్రపంచ నెం.1తో టైటిల్‌ఫైట్ నేడు

పారిస్: రెండుసార్లు ఒలింపిక్ పతక విజేత పీవీ సింధు ఫ్రెంచ్ ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీలో ఫైనల్‌కు దూసుకెళ్లింది. శనివారం ఇక్కడ జరిగిన సింగిల్స్ సెమీఫైనల్లో సింధు 21-10, 20-22, 21-16తో జపాన్ షట్లర్ హినా అకెచిపై గెలిచింది. ఈ ఏడాది సూపర్ 750 సిరీస్ టోర్నీలో ఫైనల్ చేరడం సింధుకిది రెండోసారి. అంతకుముందు జపాన్ ఓపెన్‌లో ఫైనల్ చేరింది. ఆదివారం జరిగే టైటిల్ పోరులో ప్రపంచ నెంబర్‌వన్ అన్ సే యంగ్ (దక్షిణ కొరియా)తో సింధు తలపడనుంది.



ఏడాదిన్నర పాటు డిప్రెషన్‌లోనే.. మాట్లాడేందుకు ఎవరూ లేరు: అమిత్ మిశ్రా

క్రికెట్ కెరీర్ తొలినాళ్లలో తాను ఎదుర్కొన్న కఠిన పరిస్థితుల గురించి భారత మాజీ క్రికెటర్ అమిత్ మిశ్రా తాజాగా వెల్లడించాడు. జట్టులో చోటు కోల్పోయిన తర్వాత ఏడాదిన్నర పాటు డిప్రెషన్‌లోకి వెళ్లిపోయాయని తెలిపాడు. ఐపీఎల్ 2027కి ముందు ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు స్పిన్ బౌలింగ్ కోచ్‌గా అమిత్ మిశ్రా నియమితుడైన సంగతి తెలిసిందే. తాజాగా ప్రముఖ వ్యాఖ్యాత ఆకాశ్ చోప్రా నిర్వహించిన ఓ ఇంటర్వ్యూలో అతడు పలు విషయాలు పంచుకున్నాడు.

'దేశం తరఫున ఆడిన ఆనందం ఎంతోకాలం నిలవలేదు. జట్టులో చోటు కోల్పోయిన తర్వాత నా కెరీర్ ఒక్కసారిగా గందరగోళంలో పడింది. ఏడాదిన్నర పాటు డిప్రెషన్‌లోకి వెళ్లిపోయా. నా తప్పేంటని పదేపదే ఆలోచించేవాడిని. అన్ని చోట్లా క్రికెట్ ఆడుతున్నా.. అసలు నేనేం తప్పు చేశాననే ప్రశ్నే నా మనసులో తిరుగుతుండేది. ఆ సమయంలో నా బాధను పంచుకునేందుకు నాతో ఎవరూ లేరు. కుటుంబ సభ్యులతో చెప్పుకుందామంటే వాళ్లు టెన్షన్ పడతారేమో అనిపించేది. ఆ దశ నాకు అత్యంత క్లిష్టంగా గడిచింది' అమిత్ మిశ్రా వెల్లడించాడు.

దేశవాళీ క్రికెట్‌లోనూ ఎదురుదెబ్బలు

భారత జట్టుకు ఆడినప్పటికీ.. ఆ తర్వాత దులీప్ ట్రోఫీ జట్టులోనూ, జోనల్ విభాగానికి సంబంధించిన ఇండియా-ఎ జట్టులోనూ మిశ్రాకు చోటు దక్కలేదు. ఒక సీజన్‌లో పేలవ ప్రదర్శన అతడి పరిస్థితిని మరింత దిగజార్చింది. 'నేను భారత్‌కు ఆడాను. కానీ జట్టు నుంచి తప్పించారు. ఆ తర్వాత దులీప్ ట్రోఫీలోనూ చోటు దక్కలేదు. జోనల్ జట్టు నుంచి ఇండియా-ఎకు కూడా ఎంపిక కాలేదు. అసలు నాకేం జరుగుతుందో అర్థం కాలేదు. ఒక సీజన్ సరిగా ఆడలేదు. ఓ సెలెక్టర్ నాతో మాట్లాడుతూ.. నేను సరిగ్గా ప్రదర్శన చేయడం లేదని చెప్పాడు. అప్పుడు కూర్చుని ఆలోచించా. భారత జట్టుకు ఆడాలనే ఆలోచనలోనే ఉన్నానని, కానీ దేశవాళీ క్రికెట్‌లో మాత్రం సరిగ్గా రాణించడం లేదని అర్థం చేసుకున్నా. నేను రాణించనంతవరకు పరిస్థితులు మారవని అర్థం చేసుకున్నా. బ్యాటింగ్‌పైనా దృష్టి పెట్టా. ఆ తర్వాత దులీప్ ట్రోఫీకి ఎంపికయ్యా. అప్పుడే కష్టపడి ప్రదర్శన చేస్తేనే అవకాశాలు వస్తాయని అర్థమైంది. నాకు అండగా నిలిచే గాడ్‌ఫాదర్ ఎవరూ లేరు. కాబట్టి ప్రతిసారీ నా ఆటతోనే నన్ను నేను నిరూపించుకోవాలని తెలుసుకున్నా' అని మిశ్రా పేర్కొన్నాడు.



జింబాబ్వేతో రెండో వన్డే: టాస్ నెగ్గిన భారత మహిళా జట్టు

వడోదర వేదికగా భారత్-జింబాబ్వే మహిళల జట్ల మధ్య రెండో వన్డే జరగనుంది. ఈ క్రమంలో టాస్ నెగ్గిన భారత్.. బ్యాటింగ్ ఎంచుకుంది. దీంతో జింబాబ్వే తొలుత ఫీల్డింగ్ చేయనుంది. ఈ మూడు వన్డేల సిరీస్‌లో భారత్ 1-0 తేడాతో ఆధిక్యంలో ఉన్న సంగతి తెలిసిందే. రెండో వన్డేలోనూ గెలిచి సిరీస్ పట్టేయాలనే పట్టుదలతో ఉంది. కాగా ఇప్పటికే మూడు టీ20ల సిరీస్‌ను టీమిండియా క్లీన్ స్వీప్ చేసిన సంగతి తెలిసిందే.

భారత మహిళా తుది జట్టు:

స్మృతి మంధాన(కెప్టెన్), ప్రతీకా రావల్, షఫాలీ వర్మ, హర్మన్ ప్రీత్ కౌర్, తేజాల్ హసబ్నిస్, దీప్తి శర్మ, రిచా ఘోష్(వికెట్ కీపర్), వైష్ణవి శర్మ, సయాలీ, శ్రీచరణి, జింటిమని కలిత



PRINTED, PUBLISHED AND OWNED DONDLAVAGU BHAVYA, PRINTED AT LAKSHMI OFFSET PRINTERS, CHUTTUGUNTA, VIJAYAWADA AND PUBLISHED FROM VIJAYAWADA
D.NO. 28-2-22, II FLOOR, SHAIK MOHIDDEEN STREET, ARUNDELPET, VIJAYAWADA-520002. EDITOR DONDLAVAGU BHAVYA. PH . 08562-461571 APTEL/2025/16480